ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phones: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఉదయం *

సంపుటి 11 : సంచిక 130 * సికిందరాబాద్ 11—2—1971 గురువారం * 8 పేజీలు : 13 పైసలు

112296

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాజువల్	249 సెం.మీ. వరకు సెం.మీ.	రు 4-00
కంట్రాక్టు	250 సెం.మీ. 12 నెలలకు	 3-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	సెం.మీ.	రు. 4-00
ప్యానల్స్	క్యాజువల్	రు. 30/-
	కంట్రాక్టు (26 ప్యానల్స్-12 నెలలు)	రు. 25/-

(సర్‌చార్జి 10% అదనం)
వివరాలకు అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

విమానాన్ని మళ్లించుకుపెళ్లిన దుండగుల అప్పగింతకుపాకిస్తాన్‌నిరాకరణ

"కాశ్మీర్ వీరులు"గా చిత్రిస్తూ సన్మానించడానికి సన్నాహాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (పి టి ఐ)

జమ్ట్‌వల లాహోర్‌కు భారత విమానాన్ని బలవంతంగా మళ్లించుకొని పోయిన వారు భారత జాతీయులని తాము భావించడం లేదని అందువల్ల వారిని భారత ప్రభుత్వానికి అప్పగించవలసిన అవసరంలేదని తాము భావిస్తున్నట్టు పాకిస్తాన్ ప్రభుత్వం నేడు మరోసారి స్పష్టంచేసింది.

లాహోర్‌కు మళ్లించుకొని పోయిన ఈ విమానాన్ని ఈ నెల 25వ తేదీన వారు వెళ్ళివేశారు

పాకిస్తాన్ రేడియో నేటి ఉదయం ప్రసారంలో భారత విమానాన్ని మళ్లించుకొని వచ్చిన వారిని విడుదల చేసే ప్రసక్తే లేదని వారు కాశ్మీర్ నుండి వచ్చిన స్వాతంత్ర్య సమరయోధులని పేర్కొన్నది

లాహోర్:-

శ్రీనగర్‌నుండి లాహోర్‌కు భారత విమానాన్ని మళ్లించుకొనివెళ్లిన ఇద్దరు దుండగులను పశ్చిమ పాకిస్తాన్‌లోను పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోను ఊరేగించుతారని వారి ప్రతినిధి షబ్బీర్ అహ్మద్‌బట్ తెలిపారు. ఆ దుండగులు ఐదిరు ప్రదేశాలలో ఆస్పత్రిలో ఉన్నారని వారిని ఈవారం ఆఖరులో వంపించి వేస్తారని ఆయన ప్రకటించారు. ఆ ఇద్దరు దుండగులు ఖురేషి హనీఫ్, మహ్మద్ అష్రాఫ్‌లను ఆస్పత్రిలో చూడటానికి వందలాది ప్రేక్షకులు ఆసక్తి చూపారు. సోమవారంనాడు ఆ దుండగులలో ఒకరైన ఖురేషీహనీఫ్‌కు ఆయన అభిమానులు విందు ఇచ్చారు.

భారత హైకమిషన్ ముందు పాకిస్తానీల ప్రదర్శన

రావల్పిండి.

ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ కార్యాలయం మీదికి పొరలతో దాడికి వచ్చిన పాకిస్తాన్ ప్రదర్శకులను పోలీసులు నిన్న తుపాకి మందలను ప్రయోగించి తరిమివేశారని ఈ సందర్భంగా పలువురు గాయపడినారని తెలుస్తున్నది. సైనిక శిక్షణపొందిన కార్యకర్తలు ముప్పది మందిని పోలీసులుతరిమివేశారనీతరిమి వేతలో ఒక పోలీస్ అధికారికి కొందరు కానిస్టేబుల్స్‌కు గాయాలు తగిలాయని తెలుస్తున్నది

భారత హైకమిషన్ కార్యాలయం వర్గీ చర్కకు కిటికీలకు నష్టాన్ని కలిగించిన పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు

నిన్న పలుబదిమంది మహిళలుకూడా భారత హైకమిషన్ ముందు ప్రదర్శనలు జరిపారు. భారత కాశ్మీర్‌లో ప్రభుత్వం అత్యాచారాలను జరుపుతున్నదని ఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషన్ నిబంధనిని పీడిస్తున్నదని కాశ్మీర్ తమదని భారత విమానాన్ని మళ్లించుకొని వచ్చిన అపాన్. హనీఫ్‌లు వర్ధిలాలని వారు నినాదాలు చేశారు. వీరంతా పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ వారు మరికొందరు ప్రదర్శకులు వీధులలో ఊరేగింపుతీసి భారతవ్యతిరేక నినాదాలు చేశారు. తాష్కెంట్ ఒప్పందాన్ని [illegible] ఉరితీయాలని కోరారు. భారత హైకమిషన్ [illegible] ప్రదర్శకులు నిన్న దాడి చేసిన సంఘటన పీడ పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ప్రకటనచేసి. ఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషనన్ పై హింసాచర్యలు జరుపుతున్నా తమ ప్రజలను ఇంతకాలంగా ఉదేక పడకుండా ఆపి ఉంచగలిగామని ఈ సంఘటన మాత్రం విచారకరమని తెలిపినది

ముజీబురు రహమాన్ అభ్యర్థన

ప్రస్తుతం పాకిస్తాన్ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యల దృష్ట్యా తక్షణమే ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరచాలని అవామీ లీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్ ఒక ప్రకటన జేశారు తమ పార్టీ మాత్రమే పాకిస్తాన్‌కు రాజ్యాంగాన్ని ఇవ్వగలదని ఆయన పేర్కొన్నారు.

ఢాకాలో ముజిబుర్ రహమాన్ మాట్లాడుతూ పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీని త్వరలో సమావేశ పరచాలని కోరారు

పాకిస్తాన్ విచారి ప్రకటన

ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్‌పై నిన్న పాకిస్తానీ ప్రదర్శకులు దాడి జరిపినందుకు పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తమ విచారాన్ని వ్యక్తం చేసింది. భారత హైకమిషనర్ బి కె ఆచార్యకు పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం వారు నిన్నటి సంఘటనపై తమ విచారాన్ని తెలిపారు. ఇకముందు ఇట్టి సంఘటనలు జరుగకుండా చూస్తామంటున్నారు

నష్టపరిహారాన్ని ఇవ్వాలని సూచన

హైదరాబాద్ :-

విధాన పరిషత్తు సభ్యుడు మౌలానా హఫీజ్ అబు యూసుఫ్ ఒక ప్రకటనలో పేర్కొనేన భారత విమానానికిపాకిస్తాన్ నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు. విమానాన్ని మళ్లించుకొని వెళ్ళినవారికి ఆశ్రయాన్ని ఇవ్వడంవల్ల ఈసంఘటనలో పాకిస్తాన్ బద్రతకు ఉన్నదని స్పష్టమవుతున్నదని ఈ విధంగా విమానాలను మళ్లించుకొనిపోవడాన్ని భారత ముస్లింలు ఖండించుతున్నారని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

అర్ధాంతర ఎన్నికలు

పశ్చిమ బెంగాల్, తమిళనాడులో నామినేషన్లు వేయడం నిన్నటితో పూర్తి అయినది లోకసభ అర్ధాంతర ఎన్నికలకు సంబంధించి పట్టాలకి చేరినవి.

పశ్చిమ బెంగాలులోని 40 స్థానాలకు 160 మంది అభ్యర్థులు త్రిపురలోని రెండు స్థానాలకు 12 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు పశ్చిమ బెంగాలులో చివరి లోపల నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్య ఘోష్ అతని అధికార కాంగ్రెసు ప్రత్యర్థి శ్రీ నారాయణ చౌదరికూడా ఉన్నారు. అనన్‌సోల్ నియోజక వర్గంనుండి వీరు పోటీ చేస్తున్నారు. ఈ నియోజక వర్గానికి రద్దయిన లోక్‌సభలో సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ దేవీన్‌సేన్ ప్రాతినిధ్యం వహించారు

* * *

కలకత్తా: కలకత్తా నగరంలోని వివిధ నియోజక వర్గాలలో పోటీ చెస్తున్న పలు

(మిగతా 7వ పేజీలో

ఘర్షణ, గందరగోళం మధ్య సవాలు ఎన్నికల సమష్టి వేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (యు ఎన్.ఐ)

లోక్‌సభకు పోటీ చెస్తున్న అభ్యర్థులందరినీ ఒకేవేదికపై ప్రసంగింప చేయడానికి ఏర్పాటైన ఒక సమావేశం మధ్యలో గందరగోళం మధ్య సమాప్తమైనది

ఢిల్లీ జూనియర్ లేబరు కారు సమావేశ హాలులో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి

(మిగతా 2వ పేజీలో

హనోయ్, సైగాన్ సేనలమధ్య భీషణ సమరం

క్వాంగ్ టి దక్షిణవియత్నాం ఫిబ్రవరి 10 (రాయిటర్)

లావోస్‌లోనికి పొడుచుకువచ్చినదక్షిణ వియత్నాం సేనలు హోచిమిన్ మార్గాన్ని తెరుచుకుంటున్నాయని అయితే ఉత్తర వియత్నామ్ సైన్యాలకు వాటికిమధ్య భీషణ సమరం సాగుతున్నదని తెలిసింది

ఉభయులు మోర్టారులతోను ఆటోమెటిక్ ఆయుధాలతోనువరస్పరందాడులు జరుపుకున్నారు

సోమవారంనుండి 10వేల మందిదక్షిణ వియత్నాం సేనలు లావోస్‌లోప్రవేశించినట్లు సైగాన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

లాస్ ఏంజెల్స్‌లో తిరిగి భూప్రకంపనలు

లాస్‌ఏంజెల్స్, ఫిబ్రవరి 10 (రాయిటర్)

లాస్‌ఏంజెల్స్‌లో గత రాత్రి తిరిగి మూడుసార్లు భూమికంపించింది

అంతకు 15 గంటలక్రితం పెద్ద ఎత్తున సంభవించిన భూకంపంలో కనీసం 28 మంది మృతిచెందిన విషయం పాఠకులకు విదితమే

చంద్రమండల యాత్రికులు 'క్వారంటైన్' ప్రవేశం

వాషింగ్టన్, ఫిబ్రవరి 10 (ఎపిపి)

చంద్రమండలం నుండి తిరిగివచ్చిన ముగ్గురు అమెరికన్ యాత్రికులునేడుమళాలకు మునుగులు దరించి "క్వారంటైన్ బాక్స్"లో ప్రవేశించారు

వీరు నేడు తెలవారుజామున 2-55 గంటలకు పసిఫిక్ మహాసముద్రంలో సురక్షితంగా దిగిన విషయం పాఠకులకు విదితమే.

వీరిని హెలికాప్టరుద్వారా యు.ఎస్ ఎస్ న్యూఆరీన్స్ నౌకలో దేర్చారు.

శ్రీకాకుళం జిల్లాలో ఇద్దరు నక్సలైట్లు అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 పిటిఐ

శ్రీకాకుళం జిల్లాలో నిరాయుధ-జమ్ము గ్రామంలో జరిగిన ఒక సంఘర్షణలో ఇద్దరు నక్సలైట్లను అరెస్టు చేశారట్లు ఇక్కడకు అందిన అధికార సమాచారం వల్ల తెలిసింది

వారినుండి ఒక తుపాకి ఒక బల్లెం స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్ర ప్రాంత ప్రయివేటు కళాశాలల అధ్యాపకుల సమ్మె ప్రారంభం

విజయవాడ ఫిబ్రవరి 10 (పి టి.ఐ)

ఆంధ్రప్రదేశ్‌లోని అనుబంధ కళాశాలల అధ్యాపకులు నిళాశాల యాజమాన్యంతో సమితులలకుండా ప్రభుత్వమే తమకు నేరుగా వేతనాలు ఇవ్వాలనికోరుతూ నేటినుండి సమ్మెను ప్రారంభించారు ఈ పోరాటంలోని ప్రయివేటు కళాశాలలఅధ్యాపకుల సంఖ్య 8 వేల ఉంటుంది

అనుబంధ కళాశాలఅధ్యాపకులసంఘం కార్యనిర్వాహకులు నిళాశాల యాజమాన్యాలతో సమితులలకుండా ప్రభుత్వమే తమకు నేరుగా వేతనాలు ఇవ్వాలనికోరుతూ నేటినుండి సమ్మెను ప్రారంభించారు ఈ పోరాటంలోని ప్రయివేటు కళాశా

పంచాంగం

గురువారం, ఫిబ్రవరి 11

స్వస్తిశ్రీ చాంద్రమాన సాధారణ నామ సంవత్సర మాఘ కృష్ణ పాడ్యమి మధ్యాహ్నం గం॥ 8-36 ని॥ల వరకు. తదుపరి విదియ మరి రాత్రి గం॥ 9-11 ని॥ల వరకు. తర్వాత షష్ఠి వర్జ్యం ఉదయం గం. 7-44 ని॥లనుండి గం. 9-32 ని॥ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము క్రికెటారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకుశలేవనకూ, వ్యాపార సంబంధ విషయములకూ గృహవసతి నందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు కొమ్మలు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకుశలేవనకూ బహిరంగ సభలకూ, శుభము

వ్యాపార రంగం:- వెండి బంగారములు. స్థాకులు. షేర్ల ధర హెచ్చును పునెలు, మానెగింజలు, వ్రత్తి, జనవనార యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 11 ఫిబ్రవరి 1971

అగ్రరాజ్యాల "శల్యసారథ్య" ప్రయత్నాలు

అనుభవజ్ఞులైన రాజకీయ పరిశీలకులు ముందుగానే ఊహించినట్లు రష్యా, అమెరికా ప్రభుత్వాలు రంగంలోకి ప్రవేశించాయి;- బాహాటంగా వచ్చి, మధ్య వర్తులుగా వ్యవహరించడానికి యత్నిస్తే, కొంత సబవుగా ఉండేది;— అంతా "తెరవెనుక భాగోతం";- మన దేశీయ విదేశాంగ వ్యవహారాలలో అడుగడుగునా జోక్యం చేసుకుంటున్నాయి;- భారతదేశం అంటే మాస్కో- నియంతలకూ, వాషింగ్‌టన్ అధినేతలకూ.- అంత చులకన ఐపోయాము.

మన విమానాన్ని లాహోర్‌లో కాల్చివేసిన కిరాతకచర్య అనంతరం, కేంద్ర ప్రభుత్వంలో మున్నెన్నడూ లేనంత కదలిక వచ్చింది;- ఆత్మ గౌరవంగల ఒక స్వతంత్రరాజ్యం విధిగా తీసుకోవలసిన ప్రతిచర్యను హుందాగా, ఎవరూ ఆక్షేపించడానికి అవకాశంలేని విధంగా, తీసుకుంది;- పరాభవాన్ని దిగమింగి ఊరుకునే విధానానికి స్వస్తి చెప్పింది.

"తస్మాత్ జాగ్రత"- అని పాక్ నియంతలను హెచ్చరించింది.

రష్యా, అమెరికా ప్రభుత్వాలు ఆశ్చర్యపడుతున్నాయి;- సర్వ వేళలా పాకిస్తాన్ దుశ్చర్యలను సహిస్తూ, "ఆక్షేపణ పత్రాలను" పంపించడంతో సంతృప్తిపడి, అణగిమణగి కాలక్షేపం చేసిన మన కేంద్రప్రభుత్వం ఒక్కసారిగా ఆత్మాభిమానాన్ని ప్రదర్శించి, న్యాయం జరగాలని పట్టుదల వహించేసరికి, అగ్రరాజ్యాల ప్రభుత్వాధినేతలు జోక్యం చేసుకోవడానికి నిశ్చయించారు.

శల్య సారథ్యం వహించి, మనకు అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

అగ్రరాజ్యాలు రెండింటికీ పాకిస్తాన్‌తో ఉన్న ఆత్మీయ సంబంధం ఇంతా అంతా కాదు;- పాకిస్తాన్‌ను అగ్రరాజ్యాలు రెండూ ఓవలేనంత ప్రేమతో పెంచుకున్నాయి;- అంతులేని గారాబంతో కంటికి రెప్పవలె సంరక్షిస్తున్నాయి;— పాకిస్తాన్‌కు లవలేశం యిబ్బంది వచ్చినా, మాస్కో, వాషింగ్‌టన్ పాలకవర్గాలవారు ఆ యిబ్బంది తమకే వచ్చినట్లు గిలగిలలాడిపోతారు.

మన దేశ గగనతలం మీదుగా పాక్ విమానాల ప్రయాణాలను కేంద్రం నిషేధించడంతో,- పాకిస్తాన్‌కు చిక్కు వచ్చింది;- బాధలు ఎదురవుతున్నాయి.

రష్యా, అమెరికా ప్రభుత్వాలు వెంటనే కలగజేసుకుని, తమ బంధురాజ్యాన్ని ఆదుకోవడానికి నిశ్చయించాయి;- వేర్వేరుగా రంగంలోకి దిగి, రాజీ కుదర్చడానికి పన్నాగాలు ప్రారంభించాయి.

రాజీ అంటే ఏమిటి ?- అది ఎలా సాధ్యమవుతుంది ? మన ప్రభుత్వానికి సూచనప్రాయంగా సలహాలిస్తున్నారట:- అంతర్జాతీయం తగదని బోధిస్తున్నారట;- సర్దుకుపోవాలంటున్నారట;— పాకిస్తాన్ తరపున వకాల్తా తీసుకుని, యాహ్యాఖాన్‌గారి నిస్సహాయ పరిస్థితిని కొంచెం సానుభూతితో అర్థం చేసుకోవాలని హిత వచనాలు పలుకుతున్నారట.

జుల్ఫికర్ అలీ భుట్టోగారి ఒత్తిడి తట్టుకోలేని విచిత్ర రాజకీయ పరిణామ స్థితిలో యాహ్యాఖాన్‌గారు ప్రస్తుతం ఉన్నారట:- అంటేతా-

-అంటేత ?- విమానాన్ని బలవంతంగా దారి మళ్లించి, లాహోర్‌లో భస్మీపటలం చేసిన కిరాతకులను, దేశద్రోహులను అప్పగించాలని బీష్మించరాదట;- అంతర్జాతీయ పౌర విమానాల సర్వీస్ కంపెనీల సమాఖ్య ఆదేశించినట్లు, దుండగులను పాక్ ప్రభుత్వమే అరెస్టుచేసి, అక్కడి కోర్టులలో విచారణ జరిపిస్తే, మనం సంతృప్తి పడాలట;- ఆ విధంగా పాక్‌నియంతకు సలహా యిచ్చి, అంగీకరింపచేయడానికి ప్రయత్నిస్తారట.

నష్టపరిహారం గురించి పరస్పరసంప్రదింపుల ద్వారా ఒక అంగీకారాన్ని సాధించడానికి ఉభయదేశాలూ ప్రయత్నించాలట;- దుండగుల అప్పగింత విషయంలో మన ప్రభుత్వం రాజీకి అంగీకరిస్తుందనే ధీమా అగ్రరాజ్యాలకు నిండుగా ఉందట.

సారాంశమేమిటి ?— మాస్కో, వాషింగ్‌టన్ అధినేతలు తమ ఉమ్మడి రాజకీయ బంధువు యాహ్యాఖాన్‌గారికి వేర్వేరుగా గడనరి సలహా యిస్తారు;- దుండగులిద్దరినీ "కన్నడి" లోకి తీసుకోవాలి;- పాక్ నియంత కొంచెం దిగివచ్చాడనే భ్రాంతి లో పడతాము;- న్యాయ విచారణ జరిపే విధానాలను పరిశీలిస్తున్నట్లు ఒక అస్పష్ట ప్రకటన వెలువరిస్తే చాలును;- పాక్ విమానాలమీద నిషేధాన్ని రద్దుచేయాలని మన ప్రభుత్వంమీద అగ్రరాజ్యాలు ఒత్తిడి తీసుకు వస్తాయి.

కేంద్ర ప్రభుత్వం ఇరుకులో పడుతుంది;- అంక తొలగిస్తుంది.

అగ్రరాజ్యాలకూ, పాకిస్తాన్‌కూ కావలసింది అదొక్కటే;- పాక్ విమానాల నేలబ్బ విహారం ప్రారంభమయాక, కపట నాటకంతో దగాచెయ్యడం సులభం,- "కన్నడి" లోకి తీసుకోవడం అంటే ఏమిటి ?- దుండగులకు సువిశాల దివ్యభవనాన్ని విడిదియిచ్చి సపర్యలు చేస్తారు;- పట్టుదల సడలినతరవాత మన ఆక్షేపణకు విలువ శూన్యం;- న్యాయస్థానం దస్తరాలను తిరగవేస్తారు;- చివరకు "అన్ని అంశాలనూ లోతుగా పరిశీలించాము;- పాకిస్తాన్ శాసనాలప్రకారం వాళ్లు నిందితులు కారు;— వాళ్లు చేసినది నేరంకాదు.". అని ప్రకటిస్తారు;- మనం నిస్సహాయులమవుతాము;- ఇంకొక్క నిరసన వత్రాన్ని బట్వాడాచేసి సంతృప్తి పడాలి

నష్టపరిహారమా ?- మాసోల తరబడి చర్చలు జరుగుతాయి;- అంగీకారం కుదరదు.

పాక్ విమానాలమీద తిరిగి ఆంక్ష విధించడం బొత్తిగా కుదరదు;- అగ్రరాజ్యాలు మనల్నే మందలిస్తాయి; ద్వేషభావంతో ప్రవర్తిస్తున్నామని పాకిస్తాన్ బ్రహ్మాండమైన ప్రచారం చేస్తుంది:- కథ మొదటికి వస్తుంది.

దీనినే "శల్యసారథ్యం" అంటారు;- ఇలాగే దగాపడి లోగడ తాష్కెంట్‌లో చేతులు కాల్చుకున్నాము.

అగ్రరాజ్యాల జోక్యాన్ని సహించరాదు;- మాస్కో, వాషింగ్‌టన్ అధినేతలకు యాహ్యాఖాన్‌గారంటే ఎంత అభిమానమో, "కోటినొక్కసారి" రుజువవుతున్నది;— పాపం, భుట్టో మహాశయుడి ఒత్తిడి తట్టుకోలేని స్థితిలో పాక్‌నియంత ఉంటే మనకు సానుభూతి దేనికి ?- అగ్రరాజ్యాల కుటిలబుద్ధిని గమనించాలి;- భుట్టోనుచూసి భయపడుతున్న యాహ్యాఖాన్‌గారు. షేక్‌ముజీబుర్ రహ్మాన్‌గారినిచూసి ధైర్యం ఎందుకు తెచ్చుకోవడం లేదు ?- జరిగిన కిరాతక సంఘటను షేక్ ముజీబుర్ రహ్మాన్‌గారు తీవ్రంగా ఖండించారు;— న్యాయస్థానంలో దుండగులను హాజరుపెట్టి విచారణ జరిపించాలన్నారు;- ఇటీవలిఎన్నికలలో బ్రహ్మాండ విజయాన్ని సాధించిన షేక్ రహ్మాన్‌గారు,- అంతా సవ్యంగా జరిగితే, పాక్ ప్రభుత్వాధినేతగా త్వరలో అధికారం చేబడతారు;- షేక్ రహ్మాన్‌గారి అభిప్రాయానికి అగ్రరాజ్యాలదృష్టిలో విలువ లేకపోవడం గమనించదగినది

రాజీ కుదిర్చే నెపంతో రష్యన్, అమెరికన్ పాలకులు మనకు అన్యాయాన్ని తలపెడుతున్నారు;- మన కేంద్ర ప్రభుత్వానికి ఒకటే వినతి- "బహువరాక్."

తాష్కెంట్‌లో చేతులు కాల్చుకున్నామనే విషాదనత్యాన్ని గట్టిగా స్ఫురణకు తెచ్చుకోవలసిన సమయమిది;- అర్థాంతర-ఎన్నికల ధర్మమా అని, కేంద్రప్రభుత్వం, భారతజాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలనే నిర్ణయానికివచ్చి, దీక్షా కంకణం ధరించింది;- యాహ్యాఖాన్ ప్రభుత్వంనుండి వచ్చిన ఉత్తరానికి మొన్న జవాబు పంపిస్తూ, కేంద్రం ఇస్లామాబాద్ నియంతలను ఘాటుగా హెచ్చరించింది:- (1) దేశద్రోహులను మనకు అప్పగించితీరాలి;- (2) నష్టపరిహారాన్ని చెల్లించితీరాలి;- నిరాకరిస్తే, తదనంతరం వచ్చే పరిణామాలకు పాకిస్తాన్ పూర్తిబాధ్యత వహించాలని స్పష్టం చేసింది.

దేశద్రోహులకు పాకిస్తాన్ "కుమ్మక్కు" సంపూర్ణముగా ఉందని రుజువైంది;- అగ్రరాజ్యాలు తమ బాధ్యతను గుర్తెరిగి, పాక్‌నియంతలకు బుద్ధిచెప్పి మనకు న్యాయం చేకూర్చుతారా, మంచిది;- లేదా, వారి మధ్యవర్తిత్వము మనకక్కరలేదు;- ఇంత వరకూ వచ్చాక కేంద్రప్రభుత్వం వెనుకంజవేస్తే పాకిస్తాన్ దుండగాలు మరిమరీ విజృంభిస్తాయి;- ఆక్షేపణ తెలిపే హక్కునైతం కోల్పోతాము;- అంతర్జాతీయ రంగంలో నగుబాటు పాలవుతాము;- శల్యసారథ్యం దేశానికి అనర్థహేతువు;- కేంద్రం ఆలోచించాలి;- పట్టు విడిస్తే పతనం తప్పదు.

కార్యకర్తలదాడి

(1వ పేజీ తరువాయి)

కార్యదర్శి శ్రీ కె. ప్రభాకరరెడ్డి ప్రకటించారు.

రామారావు హెచ్చరిక

ప్రజాసమితి కార్యకర్తల రాడీ చర్యలు ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి అవరోధం కాగలవని జనసంఘం లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ వి. రామారావు హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పూనుకోవద్దని తమ కార్యకర్తలను ఆదేశించ వలసినదిగా ఆయన ప్రజాసమితి నాయకులను కోరారు. లేక పోయినట్లయితే ఎదురు దాడులు ప్రారంభించవలసి రావచ్చునని ఆయన హెచ్చరించారు

ఇందిరాగాంధీ తిరిగి అధికారంలోనికి వస్తే నియంతృత్వం తప్పదు

తెనాలి సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు డి. ఇందిర హెచ్చరిక

తెనాలి ఫిబ్రవరి 10, (పి.టి.ఐ.)

అవిభక్త కాంగ్రెస్‌పార్టీ ఆమోదించిన దళనూ తకార్య క్రమానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ కట్టబడి ఉన్నది. అయితే బ్యాంకుల జాతీయకరణ. రాజభరణాల రద్దు విషయంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం స్వార్థ దృష్టితో అవలంబించిన నియంత్రత్వ విధానాలను మాత్రం వ్యతిరేకిస్తున్నదని అని శాసన సభ్యులు శ్రీదొడ్డవనేని ఇందిర ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు

రాజభరణాలు రద్దు చేయడంవల్ల ఏటా అయిదుకోట్ల మిగలవచ్చునాని ప్రభుత్వ సంస్థలలో దుబారావల్ల ఏటా 50 కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగమవుతున్నదని ఆమె అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ తిరిగి అధికారంలోనికి వస్తే రాజ్యాంగం, వ్యక్తి స్వామ్యం, ప్రాథమిక హక్కులు, వాక్ స్వాతంత్ర్యం, వ్యక్తి స్వాతంత్ర్యం అన్నింటికీ ప్రమాదమేర్పడగలదని ఆమె హెచ్చరించారు.

మండల జనసంఘం అర్గనైజింగ్ సెక్రటరి శ్రీ పూర సుబ్బారావు స్వాగతం చెప్పారు. స్వతంత్రపార్టీ విధాన పరిషత్ సభ్యుడు శ్రీ కె. రోషయ్య మాట్లాడుతూ అన్నిటినీ జాతీయం చేయడం సోషలిజం కాదని అది ప్రభుత్వ నియంత్రృత్వంఅవుతుందని. పెట్టుబడిదారి విధానం కంటే కూడా అది ప్రమాదకరమైనదనిఅన్నారు

ఎన్నికలలో ఉపయోగించడానికి కోట్ల కొలది రూపాయల రష్యానిధులుబ్యాంకులనుండి తీసి యథేచ్ఛగా వినియోగంలోనికి తీసుకువస్తున్నారని కూడా ఆయన ఆరోపించారు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి నర్సారెడ్డి అన్నారు.

బ్యాంకుల జాతీయకరణవల్ల సామాన్య మానవులకు ప్రయోజనం కలిగిందని రాష్ట్ర రవాణా శాఖమంత్రి డాక్టర్ లక్ష్మీ నరసయ్య అన్నారు:

కాలనీ వాసుల సంఘధ్యక్షుడు శ్రీ నాగేశ్వరరావు మెమొరాండం సమర్పించారు.

అద్దె కోసంగోలు వర్ధతిపై ఇళ్ళ కేటాయింపులో అధికారులు అవకర జాప్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు

నగర మాజీ డిప్యూటి మేయరు శ్రీ నరసింహారావు సభకు సమర్పణ చేశారు.

"సమైక్యరాష్ట్ర విషయంలో ప్రభుత్వ విధానంపై ఎన్నికల ఫలితాల ప్రభావం ఉండబోదు"

అజమాబాద్ సభలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10

సమైక్య రాష్ట్రాన్ని కాపాడాలనే అధికార కాంగ్రెస్ విధానాలపై అర్థాంతర ఎన్నికల ఫలితాల ప్రభావం ఏమాత్రం కూడా ఉండబోదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

నిన్న ఆజామాబాద్‌లోని ఆర్.టి.సి. పారిశ్రామిక వాడలో వి కాలనీవాసుల సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

"భారతదేశ చరిత్రలో ఒక కొత్త మలుపు ప్రారంభమయింది. తీవ్రవాదులు చేపట్టిన హింసావిధానం మితవాదులు అభిమానించే బూజుపట్టిన సిద్ధాంతాలు ప్రాంతీయపార్టీలు అవలంబిస్తున్నవిచ్ఛిన్న కర ధోరణులు, అధికార కాంగ్రెస్‌చేపట్టిన అత్యుత్కట సూత్రాలు అనే నాలుగుమార్గాలలో ఏ మార్గాన్ని చేపట్టాలో దేశం నిర్ణయించుకోవలసిన సమయం ఆసన్నమైనదని ముఖ్యమంత్రి అన్నారు

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకత్వానగల నాలుగు పార్టీల ఐక్యసంఘటన ఎక్కువ కాలంపాటు మనజాలదని ఆయన జోస్యం చెప్పారు.

తెలంగాణాప్రాంతంలోనినమన్యలిప్తంకి ప్రత్యేక రాష్ట్రంలోనే పరిష్కార మార్గం సాధ్యమనే ప్రజాసమితి వాదన నిరాధారమైనదని కార్మికమంత్రి శ్రీ జి నంజీవరెడ్డి ఖండించారు.

శ్రీమతి ఇందిరాగాంధి అవలంబిస్తున్న పోకడ విధానాలవల్ల మాత్రమే జాతీయ సంపద సమాపాళులో జాతి జనులకు పంపిణీ జరగలదని రాష్ట్ర అధికార

నగరంలో పాక్ వ్యతిరేక ప్రదర్శనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

నగర యువజన కాంగ్రెసు ఆధ్వర్యాన నిన్న నగరంలో పాకిస్తాన్ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి.

ఇటీవల భారత విమానాన్ని లాహోర్‌కు మళ్లించి తదనంతరం దానిని కాల్చివేసిన పాకిస్తాన్ ఏజెంట్లు దుశ్చర్యలకు నిరసనగా యువకులు ఊరేగింపు తీసారు వారుపాకిస్తాన్ వ్యతిరేక నినాదాలు వ్రాసిన అట్టలు బ్యానర్లు ధరించారు

యువజన విభాగం కన్వీనర్ శ్రీ అబు బేకర్ యూనుసీ ఊరేగింపుకు నాయకత్వం వహించారు పాతహైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు. యువకులు దీనిలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పాకిస్తాన్ విదేశాంగశాఖ మాజీమంత్రి భుట్టో దిష్టిబొమ్మనుకూడా ఊరేగింపులోనికి బర్కత్‌పురా రైల్వే స్టేషన్‌వద్ద దగ్ధం చేసారు

సికిందరాబాద్

సర్దార్ పటేల్ రోడ్‌లోని జూనియర్ కళాశాల విద్యార్థులు నేడు పాకిస్తాన్ వ్యతిరేక నినాదాలుచేస్తూ ఊరేగింపు తీసారు క్లాక్ టవర్ సెంటర్‌లో పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ గడిబొమ్మను దగ్ధంచేసారు

నారాయణపేట

పాకిస్తాన్ కవ్వింపు చర్యలకుండిసూ నారాయణపేట జూనియర్ కళాశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఊరేగింపు జరిపారు

యాహ్యాఖాన్ తదితర పాకిస్తాన్ నాయకుల దిష్టిబొమ్మలను తగులబెట్టారు

అచ్చంపేట

పాకిస్తాన్ వ్యతిరేక నినాదాలుచేస్తూ అచ్చంపేట జూనియర్ కళాశాల విద్యార్థులు ఊరేగింపు జరిపినట్లు ఆంధ్రభూమి విలేకరి తెలిపారు

దగ్ధంచేసిన భారతవిమానానికి మూల్యం చెల్లించాలని, దుశ్చర్యకు పాల్పడిన ఇద్దరు దుండగులను భారత దేశానికి అప్పగించాలని వారు నినాదాలు చేసారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

సికిందరాబాదు వాకర్‌టౌన్‌లోని తుంగభద్ర ఇండస్ట్రీస్ యజమానులకు, కర్మా, సికిందరాబాదు యూనిట్‌లోని తుంగభద్రఇండస్ట్రీస్ స్టాఫ్ యూనియన్‌కు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని తీర్చు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదు పారిశ్రామిక న్యాయస్థానానికి నివేదించింది.

కృత్రిమ ఉపగ్రహాలద్వారా కమ్యూనికేషన్ల సౌకర్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

భారతదేశానికి విదేశాలతో కమ్యూనికేషన్ల సౌకర్యాలు చిరకాలంగా ఉంటూ ఉన్నాయి ఈ రంగంలో భారతదేశం త్వరలో నూతనశకంలో అడుగుపెట్టబోతున్నది కృత్రిమ ఉపగ్రహాలద్వారా కమ్యూనికేషన్ సదుపాయాల నిమిత్తమై పూనా సమీపాన అర్వి అనేచోట నిర్మిస్తున్న భూతల కేంద్రం దాదాపు పూర్తి కావచ్చింది మరికొన్ని నెలల్లో, భారతదేశానికి విదేశాలతో ఇంటిలాంటి కమ్యూనికేషన్ సౌకర్యాల నిమిత్తం హిందూమహాసముద్రంపై ప్రయోగించిన కృత్రిమ ఉపగ్రహం ద్వారా వార్తాప్రసార సౌకర్యాలను కల్పిస్తారు

భారతదేశంలో వివిధప్రాంతాలమధ్య టెలికమ్యూనికేషన్ సౌకర్యాలను కల్పించడానికి స్తంభాలు పాతి తీగెలు వేసి, వద్దారి ఇప్పుడు వాటిస్థానంలో కాయాక్షియల్ కేబుల్ వద్దతినీ, మైక్రోవేవ్ రేడియో రిలే వద్దతినీ విరివిగా ఉపయోగిస్తున్నారు వివిధదేశాలమధ్య కమ్యూనికేషన్ సౌకర్యాలకు, లోగడ ఫ్రీక్వెన్సీ ఎక్కువగా కల్గిన రేడియో తరంగాలను ఉపయోగించేవారు ఒక రేడియో తరంగం లేదా సంకేతం సెకండు కాలంలో పొందే ప్రకంపనాల సంఖ్యను ఫ్రీక్వెన్సీ అని వ్యవహరిస్తారు. ఇప్పుడు సముద్రగర్భంలో వేర్వేరు ఫ్రీక్వెన్సీలు కలిగిన కేబుళ్ళను వేసి, వాటిద్వారా వార్తలు సందేశాలు పంపుతున్నారు. మరీ ఇటీవల ఇందుకు కృత్రిమఉపగ్రహాలనుఉపయోగిస్తున్నారు.

కృత్రిమ ఉపగ్రహాల ద్వారా కమ్యూనికేషన్ సౌకర్యాలకు సంబంధించిన ప్రపంచ సంస్థ (ఇంటెల్సాట్) భారతదేశం 1966వ సంవత్సరంలో సభ్యురాలుగా చేరింది. ఉపగ్రహాల ద్వారా కమ్యూనికేషన్ సౌకర్యాలను కల్పించడానికి, వాటి ప్రసారాలను నిర్వహించడానికి ఈ సంస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం ఈ సంస్థలో 76 దేశాలు సభ్యులుగా ఉన్నాయి వివిధ దేశాలు పంపుకొంటున్న కమ్యూనికేషన్లలో నూటికి 95 వంతులు ఈ 76 దేశాల మధ్యనే జరుగుతున్నది

కృత్రిమ ఉపగ్రహాల ద్వారా వార్తలు, సందేశాలు పంపుకొనే పద్ధతికి ఇటీవలే రూపకల్పన చేయడం జరిగింది. అయితే అవి కాలు కృషి ఫలితంగా. ఈ రంగంలో శీఘ్రంగా అభివృద్ధి సాధించడమైంది. కొలిఇంటెల్సాట్ ఉపగ్రహం 'ఎర్లీబర్డ్'ను అట్లాంటిక్ సముద్రం మీదుగా ప్రయోగించి అయిదు సంవత్సరాలవుతోంది. ఈ అయిదేండ కాలంలో మరో ఏడు ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టారు. వాటిలోకలిపి బాణిజ్య సరళిలో టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పించడానికి అవసరమైనకృత్రిమ ఉపగ్రహాలను కక్షలో ప్రవేశపెట్టినట్లయింది. ఈ విధంగా, ప్రపంచ చరిత్రలో తొలిసారిగా వార్తా ప్రసారాలకు ఉపగ్రహాలు ఏర్పాటయినై ఈ ఏర్పాటు ద్వారా టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారం చేసినప్పుడు బహుశా ఇప్పటికంటే ఎక్కువ ప్రయోజనాలు చేకూరుతాయి.

కృత్రిమ ఉపగ్రహాలద్వారా కమ్యూనికేషన్ సౌకర్యాలను కల్పించే నిమిత్తం, భారతదేశంలో అహమ్మదాబాద్‌వద్ద ప్రయోగాత్మకంగా వెలకొల్పిన కేంద్రం 1967వ సంవత్సరంలో పనిచేయడం ప్రారంభించింది. కృత్రిమ ఉపగ్రహాల ప్రయోగానికి, వాటి నిర్వహణకూ సంబంధించిన సాంకేతిక జ్ఞానంలో దేశ విదేశాలకుచెందిన ఇంజనీర్లకు ఈ కేంద్రంలో శిక్షణ ఇస్తున్నారు

ఈ సౌకర్యాలు ప్రజలను ఆశ్చర్యచకితులుగా చేయవచ్చును. అంతా ఇంద్రజాల మహేంద్రజాలంలాగ కనిపించవచ్చును. కాని ఈ కృషిలో నిమగ్నమైన ఇంజనీర్లు, కృత్రిమ ఉపగ్రహాలద్వారా వార్తా సౌకర్యాలు సాంకేతిక రంగంలో ప్రగతికి ప్రబల నిదర్శనమని భావిస్తారు.

ఈ వార్తా ప్రసారంకు కృత్రిమ ఉపగ్రహాన్ని భూమిపై సుమారు 22 800 మైళ్ళ ఎత్తున కక్ష్యలో ప్రవేశ పెడతారు. అవి ప్రసారం చేసే సంకేతాలు చిన్న చిన్న ధ్వనులుగా అందుతాయి వాటిని గ్రహించడానికై, వాటిశక్తిని ద్విగుణీకృతం చేయడానికి అత్యంత సున్నితమైన ఎలక్ట్రానికు పరికరాలను అతి మెతుకువతో ఉపయోగించాలి ఇటువంటికృత్రిమ ఉపగ్రహాన్ని హిందూమహాసముద్రంపై 1969 జూన్ నెలలో కక్ష్యలో ప్రవేశపెట్టారు.

ఘన్‌పూర్ సమితిలో మంచి నీటి బావుల నిర్మాణానికి 40 వేలు

మన్‌పూర్, ఫిబ్రవరి 10

ఘన్‌పూర్ సమితి స్థాయి సంఘ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది రాజవరం సర్పంచ్ శ్రీ వి రామరెడ్డి అధ్యక్షత వహించారు

సమితి ప్రాంతంలో మంచినీటి బావుల నిర్మాణానికై 40 వేల 5 వందల రూపాయలు మంజూరు చేసారు అసంపూర్ణంగా ఉన్న ఐదుపాఠశాలల భవనాల నిర్మాణానికి 29 వేల 8 వందలు, చిన్న తరహా నీటి వనరుల పథకాలకై 16 వేల 5 వందల రూపాయలు మంజూరు చేసారు.



ఆర్.టి.సి. అధికారులకు విజ్ఞప్తి

ఆర్యా,

మహబూబ్ నగర్ ఆర్.టి.సి బస్సు డిపో నుండి తా దూరు మార్గంలో నడిచే ఆర్.టి.సి బస్సులు సక్రమంగా సకాలములో రాకపోకలు జరుపుటలేదు ఈ మార్గంలో నడిచే బస్సుల వేళలు సరిగా లేవు మహబూబ్ నగర్‌నుండి ఉదయం 7 గంటలకు బయలుదేరు బస్సు మాత్రం సక్రమంగా వస్తుంది అటు తర్వాతి బస్సులు నిర్ణీత సమయం గడిచిన పిదప ఏ నాలుగైదు గంటలతో గాని బయలు దేరవు వచ్చినను అన్నియు వెంటవెంటనే బయలు దేరును ఇందువలన ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగుచున్నవి కొన్ని బస్సులు మార్గమధ్యంలోనే చెడిపోవుట వలన ఉద్యోగస్థులు దూర ప్రాంతములకు వెళ్ళే వారలకు సమయము వృధా అవుతుంది. పైగా ఆ బస్సులు స్టీజీల దగ్గర ఆవకుండా కొంత దూరము ముందు వెనుకలుగా ఆవుచున్నందు వలన సామాను మోసికొని వెళ్ళుటకు అనేక కష్టనష్టముల నెదుర్కొనవలసి వస్తున్నది.

బస్సుల వేళలు ఇంతకు పూర్వం రెండు నెలల క్రితము ఉన్నవే ప్రయాణీకులకు అనుకూలంగా ఉన్నది ఇప్పుడు మార్పు చేసిన వేళలు అనుకూలంగాలేవు పై అధికారులు గమనించి పూర్వపు వేళలను తిరిగి ప్రవేశపెట్టి బస్సులను సకాలంలో సక్రమంగా నడుప వలసిదిగా కోరుతున్నాము,

బాల్ రెడ్డి
గడేండు సర్పంచ్

* * *

సిద్ధిపేట కాలేజీలో అధ్యాపకుల అవశ్యకత

ఆర్యా,

సిద్ధిపేట జూనియర్ కళాశాలలో "కామర్స్" అధ్యాపకులు లేనందున విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉన్నది. అధ్యాపకులు లేక మొదటి సంవత్సరం విద్యార్థులకు పాఠములు జరుగక క్లాసులకు హాజరుకావటంలేదు.

"కామర్స్" వారే కాక ఎకనమిక్స్ లెక్చరార్లు కూడాలేరు.

పై అధికారులు అవసర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము

ఆర్. జగదీష్‌కుమార్
సి. ప్రభాకర్‌రావు
సిద్ధిపేట

* * *

ఉప్పల్ - సికిందరాబాద్ ప్రయాణీకుల ఇబ్బంది

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ రోడ్డుట్రాన్స్‌పోర్టు వారు ఉప్పల్-సికిందరాబాదుల మధ్యనిటి బస్సు సర్వీసునడిపిస్తున్నారు. ఇప్పటికి ఒక సంవత్సరంపైనుండి ఈసర్వీసు చాలా బాగుగా నడుస్తున్నది. అయితే ట్రాన్స్‌పోర్టు అధికారులు ఒకే బస్సునునడిపినున్నారు. ఆ ఒక్కబస్సునుమధ్యాహ్న సమయంలో ఆపివేసి ఉదయం సాయంత్రమే నడుపుటవలన చాలామంది ప్రయాణీకులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది.

ట్రాన్స్‌పోర్టు అధికారులు ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలోపెట్టుకుని మరొక అదనపు బస్సును మధ్యాహ్నసమయంలో నడిపించి ప్రజలకు ప్రయాణీకులకు సౌకర్యం కల్పించకోరుతున్నాను

కుర్రి రామస్వామి
పెద్ద ఉప్పల్

* * *

కందుగుల గ్రామంలో బస్ షెల్టర్ ఆవశ్యకత

ఆర్యా,

హుజూరాబాద్ తాలూకాలోని కందుగుల గ్రామం వర్కాల హుజూరాబాద్ మార్గంలో ఉన్నది పరిసర గ్రామాలతో కలిపి ఈ గ్రామం జనాభా 15 వేలు ఇంత జనాభా కల ఈ గ్రామంలో బస్‌స్టాండ్ ఏర్పాటు చేసారు కాని ఇంతవరకు షెల్టర్ నిర్మించనందున వర్ష, వేసవి కాలంలో ప్రయాణీకుల ఇబ్బందులు చెప్పనలవికాదు.

ఇచ్చటినుండి కరీంనగర్, వరంగల్, మహదేవ్‌పూర్, పర్కాల్, తన్నీర్, వీణవంక, జమ్మికుంట, హుజూరాబాద్ లకు మార్గాలున్నాయి రోజుకు దాదాపు 20 బస్సులు నడుస్తాయి ఎర్రప్పుడు ఈ సేజీ వద్ద 20 మంది వరకు ప్రయాణీకులు ఎక్కుతూ, దిగుతుంటారు. ఇచ్చట షెల్టర్ ఆవశ్యకత ఎంతో ఉన్నదనీ, అతిత్వరలో ఏర్పాటు చేయాలనీ అధికారులు ఎన్నోమార్లు విజ్ఞప్తి చేసుకోవడం జరిగింది

ఎండాకాలం ప్రవేశించకముందే షెల్టర్ నిర్మించాలనీ. మా గ్రామ ప్రజల కష్టములను తొలగించాలనీ ఆర్.టి.సి. అధికారులకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము

ఎస్. శ్రీనివాస్
వి రాంరెడ్డి (సర్పంచ్)
వి. కొమురెల్లి
కందుగుల

* * *

అక్కన్నపేటలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకై విజ్ఞప్తి

ఆర్యా,

మెదక్‌జిల్లా రామాయంపేట సమితికి చెందిన అక్కన్నపేట స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లు ఆపరంలేదు. ఇక్కడి నుండి ప్రయాణీకులు మెదక్, నిజామాబాద్, జోగిపేట, నంగారె

దక్షిణ హైదరాబాద్ ఫారెస్టు రేంజి ఆఫీసర్ శ్రీ కె. సంతోష్‌సింగ్ చేసిన విశిష్ట సేవలను పురస్కరించుకుని రిపబ్లిక్‌దినోత్సవంనాడు అటవీశాఖ ఛీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి. ఎస్. రావు (ఐ. ఎఫ్. ఎస్)ఆయనకు అవార్డు బహూకరించినప్పటి దృశ్యం.

పి.ఎస్.పి పిడాసమే సరియైనదని ప్రేమ్‌ఖాసిన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (యు. ఎన్. ఐ)

ఒకే అభిప్రాయంకల శక్తులు ఏకం కావడానికి అనువైన పరిస్థితి ఇప్పుడు లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలవల్ల మారిపోయిందని పి.ఎస్.పి. నాయకుడు ప్రేమ్‌ఖాసిన్ అన్నారు.

లోకసభ అర్ధాంతర ఎన్నికఫలితాలు ఎలాఉన్నా సిద్ధాంత ప్రాతిపదికగా బలాబలాల సమీకరణ అవకాశాలు మాత్రం దెబ్బతిన్నాయని యు.ఎన్.ఐ విలేకరికి ఇచ్చిన ఇంటర్‌వ్యూలో మాట్లాడుతూ ఆయన చెప్పారు

ఒకే అభిప్రాయంకల శక్తులు ఏకమయే బదులు ఇంకా చీలిపోయే పరిస్థితి ఇప్పుడు కనిపిస్తున్నదని ఆయనఅన్నారు

జాతీయాభివృద్ధి సాధనకు సంబంధించిన విధానాలు మౌలికంగా మారితే తప్ప సుస్థిరతకు అవకాశం లేదని తమ పార్టీ ఒక్కటే స్పష్టంగా చెప్పినట్టు ఆయన తెలిపారు.

కొన్నిటిలో ఎస్. ఎస్. పి విధానాలు మార్క్సిస్ట్‌పార్టీ విధానాలను పోలిఉన్నాయని మరికొన్నిటిలో జనసంఘాన్ని నైతం మించిన తీవ్రమితవాద విధానాలనుసూచించినదని ఆయన చెప్పారు.

గవర్నర్లు, కలెక్టరుల పదవులను రద్దు చేయాలనీ పాలనారంగంలో ముఖ్యమైన పదవులను కూడా ఎన్నికల ద్వారానే భర్తీచేయాలనీ, దేశభద్రతవ్యం విప్లవోద్యమాలపైనే ఆధారపడి ఉంటుందనీ ఎస్. ఎస్.పి. చేసిన ప్రకటనలు ప్రజాస్వామిక సోషలిస్టు పార్టీలవిధానాలకంటెమార్క్సిస్టు పార్టీ విధానాలకు దగ్గరలో ఉన్నాయని శ్రీ ఖాసిన్ అన్నారు

అల్పసంఖ్యాక వర్గాలకు ముఖ్యంగా ముస్లిమ్‌లకు ఎస్.ఎస్ పి. చేసిన హెచ్చరిక భారతదేశంలోటిబెట్‌కూడా అంతర్భాగమనే దాని విశ్వాసం భారత-పాకిస్తాన్‌లను తిరిగి విలీనం చేయాలనేదానిఅభిమతమూ చూస్తే సామ్రాజ్య విస్తరణ వాంఛకల తీవ్రవాదపార్టీగా కనిపిస్తుందనీ ఖాసిన్‌అన్నారు

సంపన్నులకూ, పేదలకూ మధ్యకల ఆర్థిక వ్యత్యాసాలను తగ్గిస్తాయని.జీవితావసరాలకు అనుగుణమైన వేతనాలను ఉద్యోగులకు ఇస్తామనీ, అసిహక్కులనుకాపాడతామని ప్రతి కుటుంబానికి ఒక ఇల్లు కల్పిస్తామనీ, జనసంఘ్ తన ఎన్నికలలో వాగ్దానం చేసినది. ఆ వాగ్దానాలువెరవేర్చకూడదానికి తగిన నిధులను ఎక్కడనుండి సమీకరిస్తారు. విదేశీ సహాయం తీసుకోనప్పుడు ఇక దేశంలోని సంపన్న వర్గాలనుండే ధనాన్ని వసూలు చేయాలి కదా? అందుకనే జనసంఘ్ వాగ్దానాలను ఆబదుకు సంపన్నవర్గాలుకూడా పట్టించుకోవడంలేదని శ్రీఖాసిన్ అన్నారు.

ప్రజాబలం సంపాదించడానికే తమ పక్ష పార్టీవలె ప్రకటనలు చేసినదని శ్రీ ఖాసిన్ వ్యాఖ్యానించారు.

మితవాద పార్టీలపట్ల ఉభయ కమ్యూనిస్టుపార్టీల వైఖరి ఒకేవిధంగా ఉన్నదనీ, సోషలిస్టు వ్యవస్థ సాధనకు అనువైన జనాభ్రిప్రజాస్వామికవ్యవస్థను ఈమార్గాలద్వారా రాజ్యాంగ పరిధిలో సాధించలేదని మార్క్సిస్టుపార్టీ చెబుతుండగా పార్లమెంటు విధానసభలో ఆమోదించిన బిల్లులలో కూడానే న్యాయమూర్తులుగా నియమించాలని మితవాద కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నదని ఆయన చెప్పారు.

తమ పార్టీమాత్రం అంత తీవ్రవైఖరి తీసుకోలేదని ఆయన చెప్పారు.

ఉభయ కాంగ్రెస్‌పార్టీలూ దాదాపు ఒకే రీతిగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

భూములపై గరిష్ఠ పరిమితిని తగ్గించడానికి కానీ,భూసంస్కరణలకు కొత్త శాసనం తీసుకురావడానికి కానీ అధికార కాంగ్రెస్ తన ప్రణాళికలో వాగ్దానం చేయలేదు పట్టణ ప్రాంతాలలోని ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధించే బదులు ఏవో హద్దులుపెట్ట తలచినదని ఆయన అన్నారు.

ఉభయ కాంగ్రెస్ పార్టీలపక్ష తేడా అధికార కాంగ్రెస్ వామపక్ష విధానాలవైపు మొగ్గుచూపడంలేదని,మితవాద విధానాలవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ మొగ్గుచూపడమేననీ ఆయన వివరించారు

అత్యంగా గిట్టుబాటుకాని కూలిమతాలపై శిస్తు రద్దుకూ, వ్యవసాయ దారులపై ఆదాయపన్ను బదులు శిస్తు విధించాలనీ తమపార్టీ సూచించినట్టు ఆయన చెప్పారు

గ్రామీణ బదులు సహకార సంస్థలను ఏర్పాటు చేయడం లోకు వ్యాపారాన్నీ విదేశీ వాణిజ్యాన్ని ప్రభుత్వం స్వీకరించడంద్వారా ధరలు తగ్గించాలనీ తమ పార్టీ సూచించినదని ఆయన చెప్పారు

జాతీయకరణను సోషలిజంగా తమ పార్టీ భావించదనీ, ప్రభుత్వ రంగాన్ని క్రమంగా విస్తరించవలయాలనీ దానిలోని లోపాలను అధిగమించడానికి సంపూర్ణ అధికారాలుకల సంస్థలనుఏర్పాటు చేయాలనీ తమపార్టీ సూచించినట్టు ఆయన చెప్పారు.

పార్టీ విరాయించిన వ్యక్తి జాతనతప్పుడుగా కొనసాగే అవకాశం లేకుండాచేయాలని ప్రకటించడంద్వారా ఆ విషయంలో తమపార్టీ ఒక్కటే స్పష్టమైన విధానాన్ని సూచించినదని శ్రీ ఖాసిన్ చెప్పారు.

హెల్త్ విజిటర్లు సహాయకమంత్రసానుల శిక్షణ సమాప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఆరోగ్య విషయక విద్యా కేంద్రం వారు హైదరాబాదులోని హెల్త్ మ్యూజియంలో జనవరి 21 నుండి నిర్వహిస్తున్న హెల్త్ విజిటర్లు, సహాయక మంత్రసానుల పునశ్చరణ శిక్షణ కార్యక్రమం గత శనివారంనాడు ముగిసింది. వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టరు సతీమణి శ్రీమతి కె. ప్రేమపాయ్ అభ్యర్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

వైద్య ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరు డాక్టర్ ఎం. ఎ. అన్సారీ యీ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 16 మంది హెల్త్ విజిటర్లు, 11 మంది సహాయకమంత్రసానులు ఈ శిక్షణ కార్యక్రమంలోశిక్షణ పొందారు.

పక్షంరోజులపాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో వైద్యఆరోగ్య విషయాలకు సంబంధించిన ఉపన్యాసాలతోపాటు చలన చిత్రాలు, పానల్ గ్రాఫ్స్, ఫ్లాష్ కార్డ్సు మొదలయిన వాటిని కూడ బోధన సమయంలో వినియోగించారు. శిక్షణ కాలంలో భారత-డచ్ సంయుక్త ఆధ్వర్యములో బాలల సంక్షేమ కార్యక్రమం అమలు జరుపుతున్న శంకరపల్లికి అభ్యర్థులు వెళ్ళారు.

స్నాతకోత్సవం సందర్భంగా డాక్టర్ అన్సారీ ప్రసంగిస్తూ రాష్ట్ర ఆరోగ్య విద్యావిషయ కేంద్రం కార్యక్రమాలలో ప్రత్యేక శ్రద్ధవహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టరుకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్య విద్యా విషయక కేంద్రం సాంకేతిక అధికారి శ్రీ సి. డి. హేమనాథ్ ముఖ్య అతిథికి స్వాగతం చెప్పుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో హెల్త్ విజిటర్లు, సహాయక మంత్రసానులు ని ర్వహిం చే పాత్రను గూర్చి వివరించారు.

ఆగ్రాలో బి.కె.డి. ఎన్నికల సభలో విద్యార్థుల గలభా

ఆగ్రా, ఫిబ్రవరి 10 (పి టి ఐ)

బి. కె. డి నాయకుడు శ్రీ చరణ్ సింగ్ ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తున్నపుడు విద్యార్థులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలిస్తూ బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపినందువల్ల సభకు మధ్యలో రద్దుచేసారు

శ్రీ చరణ్‌సింగ్ సభలో ప్రసంగించడం ప్రారంభించగానే నల్లజెండాలు ధరించిన విద్యార్థులు "చరణ్‌సింగ్ గో బ్యాక్" అంటూ నినాదాలు పారంభించారు

అయితే పోలీసులు జోక్యం తీసుకుని విద్యార్థులను శాంతింపచేసారు కాని శ్రీ చరణ్‌సింగ్ పదినిముషాలసేపు ప్రసంగించగానే విద్యార్థులు తిరిగి నినాదాలు ప్రారంభించారు

అపుడు శ్రీ చరణ్‌సింగ్ ఉద్రేకంతో "మీరుగనుక నన్ను ఇక్కడ ప్రసంగించనీయకపోతే నేను శ్రీమతి ఇందిరను ఉత్తరప్రదేశ్‌లో బహిరంగ సభలలో ప్రసంగించనీయను" అని అన్నారు.

ఎల్లారెడ్డి తాలూకా వర్తక సంఘం

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 10

ఎల్లారెడ్డి తాలూకా వర్తక సంఘ ఎన్నికలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీ ముప్పిడి నారాయణ అధ్యక్షతన గత శనివారంనాడు జరిగాయి ఈ క్రిందివారు ఎన్నికైనారు

అధ్యక్షుడు: శ్రీ జి భదయ్యగుప్త, ఉపాధ్యక్షుడు: శ్రీ వి అంజయ్య ప్రధాన కార్యదర్శి: శ్రీ రాచకొండ వెంకటేశం కార్యదర్శి: శ్రీ ఎమ్ స నారాయణ కోశాధికారి: శ్రీ ఎస్ సంగమేశ్వర్

సభ్యులు: శ్రీయుతులు ముప్పిడి నారాయణ ముత్యపు వెంటయ్య వంగిరాల్లి నాగభూషణం కాద్య శంకర్, త్యార్ల్లి అగమయ్య, శ్రేష్ఠి వందరి, పలిపెద్ది బలరాం, బందం నారాయణ. శ్రేష్ఠి ధర్మయ్య, పడిగెం దత్తయ్య యంసాని రామకిషయ్య, కుడిత్యాద విశ్వనాథం, జి గుండయ్య

వరద ప్రాంతాలకు కొత్తవరి వంగడం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10

"జల మగ్న" అన్న వరి వంగడం వరదలకు తట్టుకుని నిలబడుతుంది మంచి దిగుబడినిస్తుంది దీనిని ఉత్తర ప్రదేశ్‌లో విడుదలచేశారు ఇది ఒరిస్ వంటిది అనువైనది.

ఈ రకాన్ని నాటడంలో కాస్త ఆలస్యమయినా ఇది నవంబరు నెలాఖరుకు కోతకు సిద్ధమవుతుంది

సగటున "జలమగ్న" హెక్టారుకు 40 8 క్వింటాల్సు దిగుబడి నిస్తుంది.

కొండ ప్రాంతాలకు

కొండ చరియలలోను లోయలలోను నాటడానికి అనువయిన "డి-కె 2" అన్న నాణ్యమయిన వరి రకాన్ని ధౌలాకువాన్ (హిమాచల ప్రదేశ్)లోని వ్యవసాయ పరిశోధనా కేంద్రం వారు రూపొందించారు ఇది హెక్టారుకు 30 క్వింటాల్సు దిగుబడి నిస్తుంది.

"డి. కె 2" రకం స్థానిక జాతి రకం కన్న 40 శాతము. జాతి 270 కన్న 26 శాతము ఎక్కువధాన్యం ఇస్తుంది "డి. కె 2" రకం మొక్కలు వాలిపోవు రోగాలకు తట్టుకుంటాయి

"డి ఇ. 2" రకం 110 రోజులలో కోతకు వస్తుంది

లక్కీ విన్నర్స్ డ్రా

26 అందమైన బహుమతులు

INDALIUM

UTENSILS & KITCHENWARE

నేడే సాయంత్రం 5-30కు

మా ఎగ్జిబిషన్ పావిలియన్‌లో నిర్వహించబడును (గోషామహల్ గేటుఎదుట)

లైసెన్సు నెం 7 హైదరాబాదు పోలీస్ కమిషనర్ వారి చేయబడినది.

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి

శ్రీ జె. వి. నరసింగరావుగారు అధ్యక్షత వహిస్తారు

మా వ్యాపార పురోభివృద్ధికి మాతో సహకరించి తగిన ప్రోత్సాహాన్నిచ్చిన అభిమానులకు మిత్రులకు మా శుభాభినందనలందజేస్తూ మీ అవసరములకు మేము సర్వీసు చేస్తూ వుంటామని కృతజ్ఞతా పూర్వకంగా తెల్పుచున్నాము

తమవద్దవున్న లక్కీకూపన్లలో డ్రాను తిలకించుటకు విధ్యేయ గోరుచున్నాము.

బ్రైట్ బ్రదర్స్

నారాయణగూడ-హైదరాబాదు ఫోన్ 48400/46575

(A.A.)

శాశ్వత కావాలంటే ఫిలిప్స్

ఫిలిప్స్ కావాలంటే మెలోడి

మీ అభిమాన

ఫిలిప్స్

రేడియోలను-ట్రాన్సిస్టర్లను

ఆమోదిత డీలర్ వద్ద కొనండి

మెలోడి



తాజ్‌మహల్ హోటల్ ఎదుట అబిడ్స్, హైదరాబాద్ | ద్వారకా హోటల్ బిల్డింగ్స్ లక్డీ-కా-పూల్ హైదరాబాద్ | సూపర్ బజార్ ఎదుట, స్టేషన్‌రోడ్, హైదరాబాద్

స్కిప్పర్ రు. 415/- పన్నులు అదనం

రిమ్‌ఝిమ్



గుక్క గుక్కలో క్రొంగొత్త ఖుషి
మధురమైన రుచితో ఉత్తేజం కలిగించే కొత్త పానీయం

mcm/pb/23 tel

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్

బహుమతి గ్రహీతల జాబితా

వరుస సంఖ్య	బహుమతి గ్రహీతల పేరు చిరునామా	పరిశోధన	బహుమతి ఎవార్డు
1.	శ్రీఆర్ దాస్‌గుప్త ఇతరఇంజనీర్లు డెవలప్‌మెంట్‌డిపార్టుమెంట్ ఐటిఐ దూరావనినగర్ బెంగుళూరు-16–	(స్పిట్ ఆర్మేచర్ (రిసీవర్)	రొక్కం రు: 500లతో రజత పతకం
2.	శ్రీ బి పి దారి కరక్ ఇండస్ట్రీస్ 18-7-364 బోయిగూడ టెట్ సైడ్ లాల్‌దర్వాజ హైదరాబాద్	(ఆల్ టెర్డర్)	రొక్కం రు: 500/- లతో రజత పతకం
3.	అమితాబ్‌చంద్ర కేరాఫ్ ప్రొఫెసర్ ఇందిరాశర్మ 206/239, గాంధీ నగర్ కాన్పూర్	(అమిక్లాత్‌షిఫర్)	రొక్కం రు: 50/- లతో బ్రోంజ్ పతకం
4.	ప్రొఫెసర్ ఎ.పి.దేవిస్ ఇండియన్ సాటిస్టికల్ ఇనిస్టిట్యూట్, 203 హ్యారక్‌పూర్ ట్రంక్ రోడ్ కలకత్తా-35	(పామ్‌క్లియంబింగ్ వెర్టికల్ సైకిల్)	రొక్కం రు: 50/- లతో బ్రోంజ్ పతకం
5.	మహమ్మద్ గౌనుద్దీన్. ఇన్‌సైడ్ షేర్‌గేట్ కింగ్‌కోఠి: హైదరాబాద్ కేరాఫ్ గులామ్ అన్సారి.	గాయపడిన సైనికులకోసం గ్లాస్టాండ్	రొక్కం రు: 50/- లతో బ్రోంజ్ పతకం
6	ఆనందచరణ ఒజా ఇండ లో గ్రామం పి ఒ.మంజూరిరోడ్:జిలా బాలబోరి. ఒరిస్సా.	కటింగ్ మిషన్ ఆర్మాచర్స్	రొక్కం రు: 50/- లతో బ్రోంజ్ పతకం
7.	మహమ్మద్ అబ్దుల్లా యూనస్ సి టి జెన్ మెకానికల్ వర్క్స్. 5-1-590/2 నల్లకుంట్ట వద్ద. టూప్‌బజార్. హైదరాబాదు	ఆటోమ్యాటిక్ టూబ్లెట్ ఫిల్లింగ్ మెషిన్	రొక్కం రు: 50/- లతో బ్రోంజ్ పతకం
8.	కె రాజమణి. రినర్స్‌అండ్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ ముషీరాబాద్ ఆ.పి.	కాత్తవర్తతి మేకింగ్ ఫిలిగ్రీ ఫ్లవర్ లేయు మిషన్	రొక్కం రు 50/- లతో బ్రోంజ్ పతకం
9.	అల్టిమస్ కరోబ (ఇండియా) పి బి.నెం: 6658-బాంబే-50	లెదర్ ఫినిషింగ్ లిక్విడ్	రొక్కం రు. 50/- లతో బ్రోంజ్ పతకం
10.	ఇమ్తియాజ్ అహమ్మద్: 107, బస్కీకలాన్ దారాగంజ్. అలహాబాద్.	ఆటోమ్యాటిక్ డ్రిల్లర్	రొక్కం రు. 50/- లతో బ్రోంజ్ పతకం
11.	డైరెక్టర్: సెంట్రల్ ఎలక్ట్రో కెమికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ కరైకుడి-3, తమిళనాడు.	మిస్ట్ మెటల్ అండ్ ఫ్లింట్ కెమికల్స్ అభివృద్ధి ఇతర వర్ధతులు	రొక్కం రు 50/- లతో బ్రోంజ్ పతకం
12.	శ్రీఎ.సి కృష్ణస్వామి. 90: నాట్రేస్ రోడ్, మద్రాసు-18.	టి ఆకుల పెర్మంటేషన్‌కు సంబంధించిన అభివృద్ధి పరిశోధన	రొక్కం రు 50/- లతో బ్రోంజ్ పతకం

కళాకారుల పోటీ

రంగోలి

1. శ్రీ ఆర్ డి పెంథార్‌కర్ — మొదటి బహుమతి (డై) రు: 25/-
2. కుమారి: మంగల ఖండ్రీ
3. శ్రీ సతీష్ కుమార్ — రెండవ బహుమతి (డై) రు: 15/-
4. కుమారి జి ప్రేమావతి
5. శ్రీమతి బి ఆర్ లలితాదేవి — మూడవ బహుమతి (డై) రు: 10/-
6. శ్రీ విఠల్ నల్వాడ్‌కర్ — " " " "
7. కుమారి ఎ. వైద్య — కన్సోలేషన్ బహుమతి
8. కుమారి కవిత్ పాతిమా

వస్త్రపు అద్దకం

1. కుమారి సైవ్రియాన్ — మొదటి బహుమతి రు: 50/-
2. కుమారి హెచ్. ఎస్ బటాబాల్ — రెండవ బహుమతి రు: 30/-
3. కుమారి రోషన్‌కంజ — మూడవ బహుమతి రు: 20/-

బొమ్మల తయారీ

1. శ్రీమతి ఎస్ గుణవతి — మొదటి బహుమతి రు: 50/-
2. కుమారి ఆషాంత: ఎస్. రావు — రెండవ బహుమతి రు: 30/-
3. కుమారి వి. స్వరూప్ రాజి — మూడవ బహుమతి రు: 20/-

ప్రత్యేక బహుమతులు

1వ వర్గం
1 దక్షిణ మధ్య రైల్వే
2. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్వర్టయిజింగ్ అండ్ ఎజుయల్ పబ్లిసిటి
3. భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ
4. సర్వే ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్. ఉప్పల్

2వ వర్గం
1. లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
2. ఏగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్

ప్రభుత్వ స్టాల్స్

(ఎ) ప్రదర్శన:

1వ వర్గం
1. పి డబ్ల్యు. డి మేజర్ ఇరిగేషన్.
2. ఉపాధికల్పనా పథకాలు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్
3. పి డబ్ల్యు డి. రహదార్లు భవనములు

2వ వర్గం
1. వ్యవసాయం
2. టౌన్ ప్లానింగ్
3. అడవులు
4. మత్స్యశాఖ
5. విద్యుత్
6. గిరిజన సంక్షేమం
7 ప్రజా గ్రంథాలయాలు.

3వ వర్గం
1 పోలీసు కమిషనర్
2. పశు సంవర్ధక
3. మార్కెటింగ్

(బి) అలంకరణ:

1వ వర్గం
1. పి డబ్ల్యు. డి. భారీ నీటి పనులు
2. దేవాదాయ, ధర్మాదాయ సంస్థలు.
3. పి. డబ్ల్యు. డి రహదార్లు, భవనాలు
4. అటవీ సంపదలు
5. సేట్‌పోర్ట్ ఆఫీసర్ కాకినాడ

2వ వర్గం
1. వ్యవసాయం
2. విద్యుత్

3వ వర్గం
1. గవర్నమెంట్ హ్యాండీక్రాఫ్ట్స్ అండ్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియం
2. నేషనల్ క్యాడిట్‌కార్డ్స్

(సి) ప్రచారం

1వ వర్గం
1 స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
2 స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

2వ వర్గం
1. సెంట్రల్ బ్యాంక్
2. సమాచార. పౌర సంబంధాలు

లిమిటెడ్ సంస్థలు

(ఎ) ప్రదర్శన

1వ వర్గం
1. కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
2. ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్
3. ఉషాసేల్స్ ప్రైవేట్ లిమిటెడ్

(బి) అలంకరణ

1వ వర్గం
1. హైదరాబాద్ వనస్పతి లిమిటెడ్
2 ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్‌ఆఫ్ ఇండియా లిమిటెడ్
3 కిషన్‌చంద్ వెలారామ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్;

2వ వర్గం
1. మోదరన్ బేకరీస్ ఇండియా లిమిటెడ్
2. ఆయుర్వేదిక్ సేవాశ్రమ్ ప్రైవేట్ లిమిటెడ్
3. అజంజాహిమిల్స్ లిమిటెడ్
4. టాటా ఆయిల్‌మిల్స్ కంపెనిలిమిటెడ్

(సి) ప్రచారం

1వ వర్గం
1. యు-ఫామ్ లిమిటెడ్
2 బ్రూక్‌బాండ్ లిమిటెడ్
3 వాటర్ రీసోర్సెస్ సొసైటి

సహకార సంస్థలు

ప్రదర్శన

1వ వర్గం
1. చెన్నిమలై లీవర్స్ కోవరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటి లిమిటెడ్ కోయంబత్తూరు జిల్లా
2 ఇండియన్ హ్యాండ్లూమ్ ఫ్యాబిక్స్ మార్కెటింగ్ సొసైటి
3 హైదరాబాద్ హ్యాండ్లూమ్ లీవర్స్ సెంట్రల్ కోవరేటిక్ అసోసియేషన్ లిమిటెడ్: హైదరాబాద్.

2వ వర్గం
1 చెన్నిమలై ఇండస్ట్రియల్ వీవర్స్ కోవరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటి లిమిటెడ్.

3వ వర్గం
1 పల్లోడి వీవర్స్ కొవరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటి లిమిటెడ్; కోయంబత్తూరు జిల్లా

అలంకరణ

1వ వర్గం
1. ఇండియన్ హ్యాండూమ్ మార్కెటింగ్ సొసైటి
2 హైదరాబాద్ హ్యాండూమ్ వీవర్స్ సెంటల్ కోవరేటివ్ అసోసియేషన్.
3 వన్నరన్ మహారాష్ట్ర హ్యాండ్లూమ్.
4. చెన్నిమలై వీవర్స్ కోవరేటివ్ ప్రొడక్షన్ సొసైటి

2వ వర్గం
1 ఆంధ్ర ప్రదేశ్ వీవర్స్ కోవరేటివ్, విజయవాడ.
2. పెల్లోడి కోవరేటివ్ ప్రొడక్షన్.

ఇతర స్టాల్స్

అలంకరణ

1 యునైటెడ్ కమర్షియల్ ఎంటర్ ప్రైజస్ (2) మోహన్ రేడియోస్: (3) బాదల్‌రామ్ లక్ష్మీనారాయణ్. (4) జిందాతిలిస్మాత్.

2వ వర్గం
(1) సింగర్ నూయింగ్ మిషన్స్ (2] కీర్తి ఎంటర్ ప్రైజస్. (3) నీలగిరి టి, (4) మహమ్మద్ అబూబకర్ అండ్ కంపెని, (5) యుటిలిటి మెటల్‌వర్క్స్, (6) ధనలక్ష్మి సేఫ్ కంపెని (7) గోపతి మెటల్‌వర్క్స్

యోగ్యతా పరీక్ష

అగర్‌బత్తి

1. శ్రీ కలీముల్లా ఖాన్ — మొదటి బహుమతి
2 సువర్ణ సుగంధి ఇండస్ట్రీస్ — రెండవ బహుమతి
3. శ్రీ ఎస్ మాధవరావు గిర్దె — మూడవ బహుమతి

గాజులు

1. గవర్నమెంట్ హ్యాండీ క్రాఫ్ట్స్ ఇండస్ట్రీస్ ఎంపోరియం — మొదటి బహుమతి
అధ్యక్షుడు శ్రీ ఎమ్. నారాయణగుప్త ఉపాధ్యక్షుడు శ్రీ కె. రాములుగుప్త, ప్రధాన కార్యదర్శి: ఎమ్ వెంటయ్యగుప్త కార్యదర్శి: శ్రీ ఎస్. పాండురంగంగుప్త కోశాధికారి: శ్రీటి. అగమయ్యగుప్త

సభ్యులు: శ్రీయుతులు జి. భద్రయ్యగుప్త. ఎమ్.విశ్వనాథంగుప్త, వి.దత్తయ్యగుప్త ఎమ్ వెంకట్రామయ్యగుప్త, ఆర్. రాములుగుప్త, వి. అంజయ్యగుప్త, వి వెంకటేశంగుప్త, కంచర్లగోవిందుగుప్త గోవిందు వెంటయ్యగుప్త, ఎమ్. సీతారామకిష్టయ్యగుప్త, గోరంటిగుండయ్యగుప్త.

ఆర్థికరంగంలో సంపూర్ణ సమైక్యత సాధనకు ఉమ్మడి మార్కెట్ రాజ్యాల నిర్ణయం

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 10 (రాయిటర్)

పది సంవత్సరాలలో ఒకే కరెన్సీని ఏర్పాటుచేసుకొనేందుకు వీలుగా ఆర్థిక, ద్రవ్య వ్యవహారాలకు సంబంధించిన రంగంలో సంపూర్ణ సమైక్యత సాధించడానికి చర్యలు గైకొనాలని యూరప్ ఉమ్మడి మార్కెట్ రాజ్యాలు నిన్న ఒక అంగీకారానికి వచ్చాయి

ఉమ్మడి మార్కెట్‌లోని ఆయా రాజ్యాల విదేశాంగ ఆర్థిక మంత్రులు రెండు రోజులపాటు ఇక్కడ సమావేశమై పై విధంగా అంగీకారానికి వచ్చారు

అంతకు ముందు కనిపించిన అవరోధాలన్నిటినీ అధిగమించ గలిగినట్లు ఫ్రెంచి విదేశాంగ మంత్రి హూమన్ తెలిపారు.

పోతురెడ్డిపల్లె రైతులకు ఋణాల పంపిణీ

హైదరాబాద్ ఫిబ్రవరి 10

నెలూరు జిల్లా కోవూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె వెంకట్రామారెడ్డి యిటీవల కోవూరులో స్టేట్ బ్యాంకు కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో పోతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన 68 మంది రైతులకు 88 000 రూపాయల మేరకు ఋణాల పంపిణీ చేశారు

అంతకుముందు బ్యాంకు ఏజెంట్ శ్రీ సి వి. రామస్వామి అతిథులకు స్వాగతం చెబుతూ పంటల నిమిత్తం మంజూరైన ఋణమొత్తాలను సద్వినియోగం చేసుకొని పంటచేతికొచ్చినాక తిరిగి చెల్లించాలని రైతులకు విజ్ఞప్తిచేశారు

68 మంది రైతులకు ఎకరాకు 640 రూపాయల చొప్పున 68 000 రూపాయల మొత్తాన్ని మంజూరుచేశారనీ మొదటి వాయిదాగా 88 000 రూ పాయలను చెల్లించారనీ మిగతా మొత్తాన్ని 1971 మార్చి రెండవవారం నాటికి చెల్లిస్తారని ఆయన అన్నారు.

ముస్తయిద్ పురా ఉపాధ్యాయ సంఘం

హైదరాబాద్ ఫిబ్రవరి 10

ముస్తయిద్‌పురా ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు:

అధ్యక్షుడు: జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు: వి లక్ష్మయ్య. కార్యదర్శి: టి సత్యనారాయణరావు సంయుక్త కార్యదర్శి: ఎమ్ నర్సింగ్‌రావు, ఆర్థిక కార్యదర్శి: హబీబ్ అలి. ఆర్థికసంఘ సభ్యులు: ముదిదాస్, సౌభాగ్యవతి.



ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీసీలం సంజీవరెడ్డి ఈ నెలలోన అనంతపురంజిల్లాలోని మార్డాడు గ్రామంలో ఒక బహిరంగసభలో ప్రసంగించారు ఈ సందర్భంలో శ్రీ చేలూరి సుబ్బన్న శ్రీ సంజీవరెడ్డికి స్వాగతం చెపుతున్న దృశ్యం

పెగులుఛిరాము పరిపణికై కేరళలో ఉద్యమం

మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన పభుత్వ కార్యాలయాలపద్ద వ్యవసాయ కార్మికులపికెటింగ్

త్రివేండ్రం. ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

భూసంస్కరణల చట్టం ప్రకారం లభించే మిగులు భూమి పంపిణీకి తక్షణమే చర్యలు గైకొనాలని కోరుతూ మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన కల వేలాదిమంది వ్యవసాయ కార్మికులు నిన్న కేరళలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెటింగ్ జరిపారు

కేరళలోని పది జిల్లాలలోను ఎనిమిది జిల్లాలలో ఆ పికెటింగ్ జరిగింది పికెటింగ్ జరుపుతున్న వ్యవసాయ కార్మికులను పోలీసులు తొలగించారు.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన సాగిన భూముల ఆక్రమణ ఉద్యమ సందర్భంలోనూ ఇతర ఉద్యమాల సందర్భంలోనూ వ్యవసాయ కార్మికులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలనీ భూసంస్కరణల చట్టంలోని అంశాలక్రింద వచ్చే పిటిషన్లపై సత్వరమే నిర్ణయం ప్రకటించడానికి టిబ్యునళ్ళను ఏర్పాటు చేయాలనీ వారు కోరారు

జగిత్యాలలో అభ్యుదయ నాటక కళామండలి వార్షికోత్సవం

జగిత్యాల. ఫిబ్రవరి 10

జగిత్యాలలో అభ్యుదయనాటకకళామండలి తృతీయ వార్షికోత్సవం గత ఆదివారంనాడు స్థానిక టేనేత సహకార సంఘ ఆవరణలో జరిగింది మునిసిపల్ చైర్మన్ శ్రీ కె. రామకిష్టయ్య అధ్యక్షత వహించారు.

అభ్యుదయ నాటక కళామండలి అధ్యక్షుడు శ్రీ ఎమ్ జి రాము మండలిఆశయాలను వివరిస్తూ నాటకసంస్థలు సమాజసేవ చేస్తూ, అభివృద్ధిసాధించుటకుగాను ప్రజలు ప్రభుత్వసహకారము, ప్రోత్సాహము అవసరమని అన్నారు

కార్యదర్శి శ్రీ ఎస్. జగతీధర్ తమ నివేదికలో మండలిసాధించినవులోపాలు వివరించి, నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు

ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి ఆర్ నర్సయ్య వర్తక సంఘాధ్యక్షుడు శ్రీదారం పురుషోత్తం, జాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ రామవులు, ఆర్ట్స్ మరియు సైన్స్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణమూర్తి, మండలి కార్యక్రమములను హర్షిస్తూ తమ సందేశములలో మండలి నిరంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ, కళాభివృద్ధితో పాటు సమాజసహితమునకై పాటుపడాలని తెలియజేసారు.

ఆ తర్వాత జగిత్యాలపంచాయతీసమితి ఉపాధ్యక్షుడు శ్రీ గంధె ధర్మారావు అధ్యక్షతన జరిగిన కవిసమ్మేళనంలో శ్రీయుతులు మాంబిడ్ల రామగౌడు! అందె వెంకటాజం. కుకశ్రీ. భాష్యాచార్య గుండయ్య సి లక్ష్మీకాంతం. బి నాగభూషణం భాస్కరరెడ్డి ఆర్. పుల్లయ్య, వెంకట సర్వయ్య, కృష్ణమాచారి ప్రభృతులు తమ కావ్యగానం చేసారు

అనంతరము ఏర్పాటుచేసిన "వాపసిచ్చిన వరకట్నం" నాటక ప్రదర్శనలో శ్రీయుతులు ఎమ్ ఎల్ నర్సయ్య, ఎస్, పి చారి, బి ఆనంద్, బి గంగాధర్, బి లక్ష్మీనారాయణ బి. సత్యం, దేవయ్య మొదలైనవారు పాలొని ప్రదర్శన విజయవంతంచేసారు

హరిజన మహాపురుషుడు సంత్‌రవిదాస్ స్మారక తపాలాబిళ్ల విడుదల

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

హరిజన మహాపురుషుడు సంత్‌రవిదాస్ హ్మదాబాద్ తంతతపాలాబిళ్ల ఈ రోజు ప్రత్యేక తపాలాబిళ్ల విడుదలచేసింది

కమ్యూనికేషన్స్‌శాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ ఈ తపాలాబిళ్లను విడుదలచేస్తూ రవిదాస్‌సాంఘికన్యాయాన్ని సాధించడానికి హరిజనులపై అగ్రకులాల పీడనను నిర్మూలించడానికి కృషిచేశారని ఆయన సేవలను వస్తుతించారు

ఈ ఇరువదవ శతాబ్దంలోకూడా సమాజంలో హరిజనులు పెక్కు అసమానత్వాలను అవమానాలనుఎదుర్కొంటున్నారని రాజ్యాంగంలో వారికి రక్షణకల్పించవలసి వస్తున్నదని ఐదువందల సంవత్సరాల కితం హరిజనుల పరిస్థితి ఇంతకంటె హీనంగా ఉండెనో ఊహించవచ్చని షేర్‌సింగ్ అన్నారు.

ఈ తపాలాబిళ్ల సంత్‌రవిదాస్ బోధనలను మరొకమారు ప్రజలన్నత్రి వధానికి తేగలదని వస్తుతకాలంలోకూడా ఆయన బోధనలను మనం పాటించవలసిన అవసరంకలదని [illegible] మంత్రి తెలిపారు.

కంగటి గ్రామంలో పశువైద్యశాలకు శంకుస్థాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 10

మెదక్‌జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. కర్రప్పర్, ఇటీవల నారాయణ్‌ఖేడ్ పంచాయతీ సమితిలోని కంగటిలో పశువైద్యశాలభవన నిర్మాణానికి శంకుస్థాపనచేశారు ప్రాంతీయఅసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఇస్రైకారుద్దీన్ యీ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటరెడ్డి అతిథులకు స్వాగతం చెబుతూ పశువైద్

క్రీడాభూమి

రంజీ ట్రాఫీ పోటీలో హైదరాబాద్ జట్టుకు అబ్బాసలీ నాయకత్వం

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (పి.టి.ఐ.)
రంజీ ట్రాఫీ డొమెస్టిక్ షిప్ (నాక్ అవుట్) పోటీలో హైదరాబాద్ జట్టుకు క్రమంగా టెస్ట్ క్రికెటరుడు అబ్బాస్ అలీ బేగ్ నాయకత్వం వహిస్తారు

ఎనిమిది సంవత్సరాల విరామం అనంతరం హైదరాబాద్ జట్టు ఫిబ్రవరి 12వ తేదీన ఢిల్లీలో మొదటి రౌండ్ ఆట ఆడుతున్నారు.

జైసింహా, ఆబిదలీ, గోవిందరాజ్, జయంతిలాల్, కృష్ణమూర్తి వంటి ప్రముఖ ఆటగాళ్లు విదేశ పర్యటనలో ఉండటంవల్ల హైదరాబాద్ జట్టులో ఫ్లాన్లనలేక పోతున్నారు. ఐనప్పటికీ హైదరాబాద్ జట్టు ప్రతిభావంతంగా, ఆడగలదని ఆశిస్తున్నారు

అబ్బాస్ అలీబేగ్ కాకుండా, సుల్తాన్ సలీమ్, మర్తుజా అలీబేగ్ జాహిద్ అలీ ఖాన్, నాగేష్, అబ్దుల్ హై నరసింహారావు మొదలైనవారు హైదరాబాద్ జట్టులో ఉంటారు.

ఈ పోటీ ఢిల్లీలో జరుగుతుంది తేదీలలో మార్పులేదని క్రికెట్ కంట్రోల్ బోర్డు నేడు బొంబాయిలో ప్రకటించింది.

మణిబాబుకు శాస్త్రి మెమోరియల్ ట్రాఫీ

సింగల్ వికెట్ క్రికెట్ పోటీల సమాప్తి

విజయవాడ, ఫిబ్రవరి 10 (యు ఎన్.ఐ)
స్టేడియం మైదానంలో జరిగిన సింగిల్ వికెట్ క్రికెట్ పోటీలో పాలకొల్లుకి చెందిన ఎస్ ఎస్ మణిబాబు. నేడు మచిలీపట్నానికి చెందిన వి ఎస్ వి ప్రసాద్‌ను ఓడించి వై. సి. శాస్త్రి మెమోరియల్ ట్రాఫీని గెలుచుకున్నాడు.

ఈ పోటీలు నేడు ముగిసాయి. భీమవరం, మచిలీపట్నం, విజయవాడ, పాలకొల్లు, గుంటూరు హైదరాబాద్ నుండి వచ్చిన 16 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు.

సెమిఫైనల్స్‌లో వి.ఎస్.వి ప్రసాద్, మణి రామస్వామిని [4-0] మణిబాబు ప్రసాద్‌ను (8-5)తో ఓడించారు

వై రామచంద్రరావు మెమోరియల్ వెస్సీవు క్రికెట్ పోటీల ఫైనల్స్ ఆంధ్ర విజయవాడ కోల్డ్స్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్లబ్ జట్టుల మధ్య రేపు జరుగుతుంది.

తుంగ సాంబయ్య స్మారక టెన్నికాయిట్ పోటీలు సమాప్తం

స్త్రీలలో బెంగుళూరు, పురుషులలో ఆర్. టి. ఆర్.సి.కి విజయం

హైదరాబాద్, ఫిబ్రవరి 10
నేడిలో ఇక్కడ సమాప్తమైన అఖిల భారత తుంగ సాంబయ్య స్మారక టెన్నికాయిట్ పోటీలలో బెంగుళూరుకు చెందిన మహిళలుఆర్.టి ఆర్.సి రిక్రియేషన్ క్లబ్‌కుచెందినపురుషులు విజయం సాధించారు

ప్రధాన అతిథి శ్రీ రాజనరసింహారావు విజేతలకు బహుమతి ప్రదానం చేశారు దాదాపు ఐదువేలమంది ప్రేక్షకులు నేడు జరిగిన పైనల్సును తిలకించారు. టోర్నమెంటు అధ్యక్షుడు శ్రీ టి రాజగోపాలాచారి స్వాగతం చెప్పారు శ్రీ ఎల్ వెంకటరామ్‌రెడ్డి క్రీడాకారులను ప్రధాన అతిథికి పరిచయం చేశారు.

తుది ఫలితాలు: పురుషుల సింగిల్స్ సెమిఫైనల్సులో ఆర్ టి ఆర్ సి.కి చెందిన నర్సుడు, మేయర్సుకు చెందిన పి. రామకృష్ణమ 21-18 20-14.తోను. విక్టరీ ప్లే గ్రౌండుకు చెందిన నర్సింగరావును చిన్నబాబు 23-21, 21-16తోను ఓడించారు.

పురుషుల డబుల్స్ పైనల్సులో ఆర్. టి.ఆర్ సి.కి చెందిన నర్సుడు, ఎం. వి. శ్రీనివాసరావులు మేయర్సుకు చెందిన పి. రామకృష్ణ. నర్సింహంలను 21-14, 11-21. 21-18తో ఓడించారు

స్త్రీల డబుల్సు పైనల్సులో బెంగుళూరుకు చెందిన బెల్లమ్మ, సీతమ్మలు, బెంగుళూరుకే చెందిన బి.ఎస్. మిని, పద్మమ్మలను 15-21 21-16, 21-12 తో ఓడించారు.

పురుషుల సింగిల్స్ పైనల్సులో ఆర్

ధన్‌బాద్ రైల్వే సిబ్బంది సమ్మె విరమణ

ధన్‌బాద్, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)
తూర్పు రైల్వేలోని ధన్‌బాద్ డివిజన్ రైల్వే కార్మికులు ఈ అర్ధ రాత్రి నుండి సమ్మెకు దిగుతున్నట్టు జిల్లా సమన్వయ సంఘం కార్యదర్శి శ్రీ జె. పి. కాను ప్రకటించారు.

బీహార్‌లో విధాయక్ దళ్ మంత్రి వర్గం విస్తరణ

పాట్నా, ఫిబ్రవరి 10 (యు. ఎన్. ఐ)
బీహార్‌లో సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గాన్ని మరి కొంత విస్తరించారు నలుగురు మంత్రులను నలుగురు సహాయ మంత్రులను నేటి ఉదయం కొత్తగా నియమించారు గడిచిన 24గంటలలో బీహార్ మంత్రివర్గాన్ని విస్తరించడం ఇది మూడవసారి. ఈ రోజు మంత్రులయిన వారంతా సంయుక్త సోషలిస్టుపార్టీవారు.

క్యాబినెట్ మంత్రులుగా నియమితులైనవారు శ్రీ కృష్ణసింగ్ చందదేవ వర్మ భోలాప్రసాద్‌సింగ్ అనుప్‌లాల్ యాదవ్, సహాయమంత్రులు తులసిదాస్ మెహతా, రామ్‌పాల్ చౌధరి, రామజీవన్ సింగ్, రామ్‌విలాస్‌సింగ్

రాష్ట్ర గవర్నర్ డి. కె బారూ ఈ మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

వేరు నియమితులైన మంత్రులను కలుపుకొని మంత్రుల సంఖ్య 28 కు సహాయ మంత్రుల సంఖ్య 16 కు పెరిగింది మొత్తం మంత్రులు 86.

సహాయ మంత్రులుగా నియమితులైన వారిలో మరొక ముగ్గురు నేడు ప్రమాణ స్వీకారం చేయలేదు. వారు డాక్టర్ విద్యానాథ్ ఝా, ఇమాముల్ హైదాన్, రామకృష్ణరామ్.

అర్ధాంతర ఎన్నికలు

(12వ పేజీ తరువాయి)

గురు అభ్యర్థులకు పోలీసు రక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు కమిషనర్ శ్రీ రంజిత్ గుహ చెప్పారు అడిగిన అభ్యర్థులకు రక్షణ కల్పించగలమని హామీ ఇచ్చారు అభ్యర్థుల పేర్లను ఆయన చెప్పలేదు అయితే వారు అనేక రాజకీయ పార్టీలకు చెందినవారని మాత్రం చెప్పారు

* * *

పశ్చిమ బెంగాలులోని బారాసగర్ నియోజక వర్గంలో బంగ్లా కాంగ్రెసు నాయకుడు శ్రీ అజయముఖర్జీకి, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉపముఖ్యమంత్రిగా ఉన్న మార్క్సిస్టు నాయకుడు జ్యోతిబసుకు మధ్య ఉపఖాముల పోటీ జరుగుతుంది. నామినేషన్లు దాఖలయ్యే సమయం ముగియగానే మిత్రులుగా కిమ్మా నిన్న అభ్యర్థి శ్రీ శివపాద భట్టాచార్జీ ఉప సంహరణకోవడంతో ఈ నియోజక వర్గంలో జరిగే పోటీ దేశాని కంతటికీ ప్రతిష్ఠాకరమైన పోటీగా పరిణమించినది.

పాకిస్తాన్ భారత్‌కు క్షమాపణ చెప్పుకొని నష్టపరిహారంచెల్లించాలి

షేక్ అహమ్మద్‌సిద్దికి అధ్యక్షతన యువజనకాంగ్రెస్ తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఎఎన్ఎస్)
తెలంగాణా యువజన కాంగ్రెస్ చిన్న శ్రీ షేక్ అహమ్మద్‌సిద్దికి అధ్యక్షతనఒక అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

యువజన కాంగ్రెస్ వార్డుకమిటి కన్వీనర్ శ్రీ మీర్‌ఖైజర్ అలీ ఈ సమావేశంలో వసంగిస్తూ అంతర్జాతీయ న్యాయ సూత్రాన్ని అతిక్రమించి తీరని నేరం చేసిన పాకిస్తాన్ ప్రవర్తనను ఖండించారు

పాకిస్తాన్ ప్రదర్శించిన నీతిబాహ్యమైన సాహసాన్ని భారత్ తిప్పికొట్టాలనికూడా ఆయన అన్నారు.

భారత ప్రభుత్వం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలకు తెగతెంపులు చేసుకొని పాకిస్తాన్‌ను శత్రుదేశంగా పరిగణించాలనీ, గడచిన 20 సంవత్సరాలపైబడి పాకిస్తాన్ భారత ప్రభుత్వం చూపుతున్న మిత్రత్వానికి బదులుగా భారత్‌పై ఎడారీతిగా ఒత్తిడి తేవాలనీ, బ్లాక్‌మెయిల్ చేయాలని ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూనే ఉన్నదనీ పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పాలంటే విజ్ఞప్తులతోనూ, విన్నపాలతోనూ లాభం లేదనీ పాకిస్తాన్ సరియైన మార్గాన్ని అనుసరించేటు భారత ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు

పాకిస్తాన్ దుష్ప్రవర్తనకువ్యతిరేకంగా విద్యార్థులు ఇంతా తీవ్రంగా ప్రదర్శనలు జరుపాలని శ్రీ అబ్దుల్ జలీల్‌ఖాన్ అన్నారు

"భారత విమానాన్ని మళ్లించుకొని పోయి దుర్బుద్ధితో దానిని పేల్చివేసిన దుండగులతో సహకరిస్తూ నేరంచేస్తున్న పాకిస్తాన్ ప్రభుత్వాన్ని మేము గర్హిస్తున్నాము హైదరాబాద్‌లోని ముస్లిములు పాకిస్తాన్ చర్యను ఖండిస్తున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి క్షమాపణ చెప్పుకొని భారత్‌కు కలిగిన నష్టానికి పరిహారం చెల్లించుకోవాలని మేము కోరుతున్నాము" అంటూ ఈ సమావేశంలో ఒకతీర్మానాన్ని ఆమోదించినారు,

శ్రీ షేక్ అహమ్మద్‌సిద్దికి పాకిస్తాన్ చర్యను ఖండిస్తూ పాకిస్తాన్ వంచక ముస్లిముల పానుభూతిని పొందాలని ప్రయత్నిస్తూ భారత్‌లోని ముస్లిములు అవిశ్వాసాన్ని దూరంచేసుకొంటుంది భారత్‌లోని ముస్లింలందరూ భారత్ కేంద్ర పాలిత మద్దతును అందజేస్తారనీ. పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానాలతో సిగుచేటు చర్యలుగా భావిస్తున్నారనీ భారత జాతి గౌరవాన్ని కాపాడటానికై వారు హృదయపూర్వకంగా పోరాటం సాగించడానికి సిద్ధంగా ఉన్నారనీ అన్నారు.

కాకినాడలో ఐదురోజులపాటు జరిగిన దక్షిణ ప్రాంతాల వస్త్రప్రదర్శనలో వివిధ శాలల ప్రదర్శనశాలలను రాష్ట్రవ్యవసాయ వస్త్రపోషణా శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం తిలకిస్తున్న దృశ్యం.

అధికార కాంగ్రెస్ ఎన్నికల గుర్తును సవాలుచేసే దరఖాస్తు మైసూరు హైకోర్టులో కొట్టివేత

బెంగుళూర్, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)
అధికార కాంగ్రెస్‌కు 'ఆవు-దూడ' ఎన్నికల గుర్తును కేటాయించడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను మైసూర్ హైకోర్టు కొట్టివేసింది

ప్రధాన న్యాయమూర్తి శ్రీ నారాయణ పాయ్ న్యాయమూర్తి శ్రీ వెంకటస్వామి గార్లు ఈ తీర్పు ఇచ్చారు.

బెంగుళూరు సిటీ నియోజక వరంనుండి పోటీ చేస్తున్న ఒక అభ్యర్థి శ్రీ జి. రంగస్వామి ఈ రిట్ పిటిషన్ ను దాఖలు చేశారు

తనకు రెండు "బియ్యంబస్తాలు" ఎన్నికల గుర్తును కేటాయించవలసిందిగా శ్రీ రంగస్వామి చేసుకున్న అభ్యర్థననుకూడా హైకోర్టు కొట్టివేసింది.

పారిశ్రామిక ప్రదర్శన ముగింపు

[ఆంధ్రభూమి ప్రతినిధి]
హైదరాబాద్, ఫిబ్రవరి 10
81వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన ఈ సాయంత్రం ముగిసింది యథారీతిగానే ఈ సంవత్సరంకూడా ఈ ప్రదర్శనం అశేష ప్రజానీకాన్ని ఆకర్షించగలిగింది.

వివిధ రంగాలకు సంబంధించిన ప్రదర్శనలలో అత్యుత్తమంగా ఉన్నవాటికి రాష్ట్రగవర్నర్ శ్రీ ఖందూబాయి దేశాయి బహుమతులు అందజేస్తూ ఈ ప్రదర్శనను నిర్వహించిన ఎగ్జిబిషన్ సొసైటికి తమ ప్రశంసల నందజేశారు.

ఈ సభకు స్వాగతం చెబుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె వి. నర్సింగరావు ఈ సంవత్సరం ప్రదర్శనకు 14 లక్షల ప్రజలు హాజరైనారనీ 7 లక్షల 60 వేల ఆదాయం లభించిందనీ చెప్పారు.

ఒక్క రూపాయి మాత్రమే ఖర్చుచేసి ఆరోగ్య పరీక్ష చేయించుకొనే అవకాశం అనేక మందికి కలగజేయటం ఈ సంవత్సరం ప్రదర్శనలో నూతనాంశమని ఆయన చెప్పారు

గౌరవ కార్యదర్శి శ్రీ కవర్‌చందర్ నివేదిక చదివారు. సహాయ కార్యదర్శి శ్రీ అహమ్మదుద్దీన్ సభకు వందన సమర్పణ చేశారు.

15 నుండి వేములవాడ విద్యార్థులు పాఠశాలల బహిష్కర

(ఆంధ్రభూమి విలేకరి)
వేములవాడ ఫిబ్రవరి 10
విడిచి వారి పరిపాలనను అంతం ముందించడానికి స్వాతంత్ర్య సమరాన్ని ఆనాడు విద్యార్థులు తమ చదువులను త్యాగంచేసి. పాఠశాలలను బహిష్కరించి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నట్లు ప్రత్యేక తెలంగాణా సాధనకై ఒక ఆయుధంగా వినియోగించబడుతున్న అశాంతికర ఎన్నికలలో ఎజాసమితి అభ్యర్థుని గెలిపించడానికై ఫిబ్రవరి 15 నుండి ఎన్నికలు ముగిసేవరకు స్థానిక పాఠశాలలను తాము బహిష్కరిస్తున్నట్లు స్థానిక విద్యార్థులు ఇటీవల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇస్లామాబాద్‌లో మన హైకమిషన్ వద్దు తిరిగి ప్రదర్శనలు

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10 (రాయిటర్)
ఇస్లామాబాదులోని భారత హైకమిషనరు ముందు దౌర్జన్యపూరిత ప్రదర్శనలకు దిగిన విద్యార్థులను చెల్లా చెదురు చెయ్యడానికి పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు. పెద్ద ఎత్తున బాష్పవాయు ప్రయోగం జరిగింది

దాదాపు 6000 మంది దాకా ఉన్న విద్యార్థి ప్రదర్శకులను గెంటడానికి పోలీసులు బెత్తాలను ప్రయోగించారు. అయితే విద్యార్థులు తిరిగి గుమిగూడి వరిసరంలో ఉన్న భారతీయ అధికారుల ఇళ్ల మీద దాడి చేసి లూటీ చెయ్యడంతోబాటు కెనడా హైకమిషనరు కారుకు నిప్పుపెట్టారు. పోలీసుల బెత్తపు ప్రయోగంలో అనేక మంది విద్యార్థులు గాయపడ్డారు. ఇద్దరు పోలీసులకు అస్వస్థతతో చేర్చారు.

హరిజనుడే హరిజన పాఠశాల హెడ్‌మాస్టర్ కానక్కరలేదని తీర్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 10
హరిజనుల విద్యా సౌకర్యాని కై ఏర్పాటు చేసిన హైస్కూలులో ప్రధానోపాధ్యాయుడు హరిజనుడే అయి ఉండాలనే కేటాయింపు ఏమీలేదనీ అందువల్ల ప్రధానోపాధ్యాయుడుగా హరిజనుడి నియామకం చెల్లనేరదనీ రాష్ట్ర హైకోర్టు నేడు తీర్పు చెప్పింది

ప్రధానోపాధ్యాయుడుగా హరిజనుడి నియామకాన్ని సవాలు చేస్తూ కోర్టులో దాఖలు చేసిన రిట్ అప్పీలును స్వీకరిస్తూ రాజ్యాంగ చట్టంలోని 16 (4) నిబంధన ప్రకారం హరిజనులకు మాత్రమే కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించలేదనీ, కోర్టు వెల్లడించింది

కృష్ణా జిల్లాలోని దోకిపర్ర గ్రామంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని హైస్కూల్‌లోనిహరిజనుని ప్రధానోపాధ్యాయుడుగా నియోగించటంపై కోర్టు ఈ విషయాలను వెల్లడించింది.

ఎగ్జిబిషన్‌లో ఈసారి ఐదువేల మందికి ఉచితంగా వైద్యపరీక్ష

కార్యదర్శి డాక్టర్ కమల్‌చంద్ర వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 10
ఎగ్జిబిషన్‌లో ఆరోగ్యపరీక్ష రోగ నిదానానికై నెలకొల్పిన స్టాలులో ప్రతిరోజు జరుగుతున్న 160 మంది ఆరోగ్య పరీక్షలు, చేసుకుంటున్నారని ఎగ్జిబిషన్ కమిటి గౌరవ కార్యదర్శి డాక్టర్ కమల్‌చంద్ర చెప్పారు.

ఎగ్జిబిషన్ కమిటి వారు ఆరోగ్య, వైద్య శాఖల తోడ్పాటుతో ఈ స్టాలును నెలకొల్పారనీ లాంఛనంగా రూపాయి చెల్లించిన ప్రతి వ్యక్తికీ రక్తపరీక్ష మూత్ర పరీక్ష ఉమ్మిపరీక్ష వివరాలు ఎక్స్‌రే కూడా తీసి ఆ తరువాత నిపుణులైన వైద్యులు పరీక్షించి రిపోర్టు రాసి ఇస్తున్నారనీ గుండెపోటువేగాన్ని ఆటపోటులను రికార్డు చేసే ఇ. సి. జి ఏర్పాట్లు కూడా కలవనీ నాలుగు రూపాయలు చెల్లిస్తే ఇ.సి.జి కూడా తీసి ఇస్తున్నారనీ ఆరోగ్య పరీక్షలకై పెద్ద మొత్తాలు చెల్లించుకోలేని పేదవారు చాలా మంది ఈ ఏర్పాట్లవల్ల లాభపడినారని డాక్టర్ కమల్‌చంద్ర ఎగిబిషన్ కమిటికి సమర్పించిన నివేదికలో అన్నారు ఆరోగ్యవైద్యశాలల డైరెక్టర్ డాక్టర్ రమేష్‌పాయ్ ప్రొఫెసర్ గోపాలరావు సహకారంతో ఈ స్టాలును నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

ఈ సారి 81వ ప్రదర్శనను ఉపరాష్ట్రపతి శ్రీ జి ఎస్ పాఠక్ ప్రారంభించారనీ. ఈ సారి సాధ్యాలు చాలా అందంగా ఆకర్షణీయంగా ఎక్స్‌పో 70 స్థాయి వద్ద లేరూపొందించారని డాక్టర్ కమల్‌చంద్ర చెప్పారు

లఘుపరిశ్రమల ఉత్పత్తులకు ఈ ప్రదర్శనవల్ల చాలా ప్రచారం లభిస్తున్నదని, ఆయన అన్నారు ఉత్తమ పరిశోధనకై ఇచ్చిన అవార్డులను గురించి కూరగాయలు పండుపుష్పాల ప్రదర్శనలను గురించి పశు ప్రదర్శన కోళ్ల పోటీలు, ఖనిజప్రదర్శన పోటీలను గురించి ఆయన వివరించారు

ఆటల పోటీలు, చిత్రకళాపోటీలు ఇతర పోటీలలో గెలిచినవారికి ఇచ్చిన బహుమతులను గురించి ఆయన వివరించారు.

నల్లగొండ జిల్లాలో 14వ తేదీన ప్రధాని పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
మర్యాపేట, ఫిబ్రవరి 10
రాష్ట్రంలో కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంలో ప్రధాని ఇందిరాగాంధీ ఈ నెల 14వ తేదీ ఆదివారం ఉదయం 9-30 గంటలకు మర్యాపేటకువచ్చి అక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తారనీ అతరువాత 11-30గంటలక నల్లగొండకు వచ్చి అక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తారని రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ పి వి నరసింహారెడ్డి జారీచేసిన పత్రికలలో తెలియజేశారు

దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత గడచిన 23 ఏళ్ళలో దేశ ప్రధాని నల్లగొండ జిల్లాను సందర్శించడం ఇదే ప్రథమం కాబట్టి జిల్లా చరిత్రలో అపూర్వమైన సందర్భంలో అసంఖ్యాకమైన ప్రజలు అమెకు స్వాగతమిచ్చి అమె ప్రసంగాన్ని ఆలకించి చరిత్రను సృష్టించాలని శ్రీ నరసింహారెడ్డి నల్లగొండ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేసారు

ప్రధాని ఇందిరాగాంధీ కాకు అధికారంలో ఉండడానికిఇంకాపద్నాలుగు నెలలు గడువు ఉన్నప్పటికి పోవలిజం సాధనకుగల అవరోధాలను తొలగించుటలోనూ ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఇతోధికమైన అధికారాలు కేంద్ర పెట్టిన నిధులు సమకూర్చి నిర్మించడానికి లోక్ సభకు రద్దు చేసి ప్రజల వద్దకు వస్తున్నారనీ. అమె ప్రసంగాన్ని ఆలకించి కాంగ్రెస్ అభ్యర్థికి వోట్ ఇచ్చి గెలిపించి సోషలిజం స్థాపనలో తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

వేములవాడ సమితి మహిళా మండలులకు కుట్టుమిషనుల సరఫరా

(ఆంధ్రభూమి విలేకరి)
వేములవాడ, ఫిబ్రవరి 10
వేములవాడ పంచాయితీ సమితిలోని హన్మాజిపేట, సుంకంపల్లి, బోయినపల్లి, అనంతపల్లిగ్రామాలలోనిమహిళాసంఘమతమ గ్రామాలలో మహిళా మండలులను ఏర్పరచుకొని కుట్టు పని నేర్చుకొనుటకుగాను మిషనులు సరఫరాకై పెట్టుకొన్న దరఖాస్తులను స్థాయి సంఘం వారు ఆమోదించి మంజూరీ చేసారు.

1.2 లక్ష 3 రూపాయలు మాత్రమే

సులభమైన వాయిదాలలో

రేడియోలు, ట్రాన్సిస్టర్లు వంకాలు, జాచీలు, స్టీల్‌ఫర్నిచర్ స్టెయిన్‌లెస్‌స్టీల్ డిన్నర్ సెట్, సైకిల్స్, సూయింగ్ మిషను సోఫా-కమ్‌బెడ్ ప్రెషర్ కుక్కర్లు మొదలగు విలువైన వస్తువులు పొందుటకు 1, 2, 3, రూపాయల పెట్టుబడి పెట్టండి

లేదా మీకు నచ్చే ఏ ఇతర వస్తువు

జాబితాలో చేరుటకు ఆఖరు తేదీ. 12-2-71

ముఖ్య ప్రకటన

ఇంత వరకు వాయిదాల పైకం చెల్లించని సభ్యులు 12-2-71 తేదీలోపు చెల్లించవలెను

జిల్లాల సభ్యులు తమ ఏజెంట్లతో పాటు స్కీము నెం. కార్డు నెం. మరియు గ్రూపు నెం కూడా తెల్పవలెను.

సంప్రదించండి: పి పి 85401

శాంతి ఎంటర్ ప్రైజెస్ స్కీమ్స్

గవర్నమెంట్ రిజిస్ట్రేషన్ నెం 809

గాంధీ విగ్రహంవద్ద నారాయణగూడ యూనివర్సిటీరోడ్

హైదరాబాద్-29 ఆం. ప్ర

SHANTI PUBLICITY (R-4851)

13 న ఖమ్మంలో అర్థగణాంకశాఖ సిబ్బంది సమావేశం

ఖమ్మం ఫిబ్రవరి 10

రాష్ట్ర అర్థగణాంక శాఖ సిబ్బందినేడ్ ఉద్యోగుల సమావేశం ఈ నెల 13 14 తేదీలలో ఖమ్మంలో జరుగుతుందని కన్వీనర్ శ్రీ ఎం సత్యనారాయణ ఒక ప్రకటన చేసారు

సంపూర్ణఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్ర చికిత్స లేకుండా పూర్ణ ఆరోగ్యాన్ని పొందుటకు సెక్స్ స్పెషలిస్టును సంప్రదించండి

(20 సంవత్సరాల అనుభవం)

డా॥ రాయ్ (గవర్నమెంట్‌రిజిష్టర్డు)

నీరసము నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకొని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రికి చికిత్సవల్ల కూడా నయం చేయబడును

సంప్రదించు వేళలు ఉ 8-00నుండి 1-00 గంట సా 4-00 నుండి రాత్రి 9-30 వరకు

రాయ్ మెడికల్ హాల్

మొదటి అంతస్తు సినియోర్ మరి రోడ్ మనోహర్‌టాకీసువద్ద సికింద్రాబాద్ ఫోన్ 72184

347 స్థానాలలో 287కు అధికార కాంగ్రెసు పోటీ

13 రాష్ట్రాల నామినేషన్ల ఉపసంహరణ తర్వాత స్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (యు ఎన్ ఐ)

మొత్తం పదకొండు రాష్ట్రాల రెండు కేంద్ర పాలిత రాష్ట్రాలలో 347 స్థానాలలో 287 [illegible] మాత్రమే అధికార [illegible] పోటీ చేస్తున్నది. ఈ రాష్ట్రాలలో పోలింగుకుముందు జరగవలసిన లాంఛనాలన్నీ పూర్తయినవి

ఈ రాష్ట్రాలలో నాలుగుపార్టీల సంపుటన అభ్యర్థులు 885 మంది ఉన్నారు అందే నియోజకవర్గాలలో పార్టీల మధ్య పోటీ ఉన్నదన్నమాట.

పోటీచేస్తున్న అభ్యర్థుల పార్టీల వారీ వివరాలు: పతివక్ష కాంగ్రెసు 153 జనసంఘం 123 సంయుక్తసోషలిస్టుపార్టీ 81 స్వతంత్రపార్టీ 29 రాష్ట్రాలవారీగా లోక్‌సభ స్థానాల వివరాలు అస్సాం-14 బీహార్ 53 గుజరాత్-24 హిమాచల్ ప్రదేశ్ 4 కేరళ 19. మధ్య ప్రదేశ్ 37 మహారాష్ట్ర 45 నాగాలాండ్ 1 రాజస్థాన్ 28, తమిళనాడు 39, ఉత్తర ప్రదేశ్ 85 అండమాన్ నికోబార్ దీవులు 1, మణిపూర్ 2

లక్కదీవి మినికాయ్ అమన్ దీవుల నుండి ఉన్న ఒకే ఒక్క స్థానానికి అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి ఎమ్. సయీద్ పోటీలేకుండా ఎన్నికయ్యారు

నాలుగు పార్టీల పంటులో లేనిమిగతా పార్టీల అభ్యర్థుల వివరాలు మితవాద కమ్యూనిస్టుపార్టీ 62 ప్రజాసోషలిస్టుపార్టీ 48. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ 32 ఉత్తర ప్రదేశ్‌లోని మొత్తం 85 సీట్లకు బి కె డి 68 చోట్ల పోటీ చేస్తున్నది తమిళనాడులో అధికారంలో ఉన్న డి.ఎమ్ కె ఆ రాష్ట్రంలోని 39 స్థానాలకు 24 స్థానాలలో పోటీ చేస్తున్నది

ఇండిపెండెంట్లు, రిపబ్లికన్‌పార్టీలోని రెండు వర్గాలు ఫార్వర్డుబ్లాకు ముస్లిమ్ లీగ్ ఆర్ ఎస్ పి. ఐ ఎస్ హిందూ మహాసభమరికొన్ని స్థానిక స్థాయిరాజకీయ పార్టీల అభ్యర్థుల మొత్తం సంఖ్య 1019

సిరిసిల్ల సమితి రైతులకు లక్ష రూపాయల రుణం మంజూరి

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ ఫిబ్రవరి 10

సిరిసిల్ల పంచాయితీ సమితి రైతులకు ఈ సంవత్సరం ఎరువులు కొనుగోలుకు గాను లక్ష రూపాయల రుణాలను పంపిణీ చేయడానికి ఇటీవల సమావేశమైన వ్యవసాయ స్థాయీ సంఘం తీర్మానం ఆమోదించింది.

"ప్రత్యేక రాష్ట్రంలోనే నిరుద్యోగ సమస్య పరిష్కారం సాధ్యం"

ఉట్నూరు సభలో డాక్టర్ చెన్నారెడ్డి పునరుద్ఘాటన

ఉట్నూరు, ఫిబ్రవరి 10

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలోనే ఈ ప్రాంతంలోని నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుందని ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి పునరుద్ఘాటించారు

ఈనెల 6న ఇక్కడ ఏర్పాటయిన ప్రజాసమితి ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతూ ఆయన పైవిధంగాఅన్నారు

తెలంగాణా రాష్ట్రంలోనే ఎస్ జి ఓల సమస్యలు తీరుతాయని ఉన్నత చదువులు చదువకోరే విద్యార్థులకు తగినసీట్లు లభిస్తాయని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో గిరిజనులతోపాటు లంబాడీవారికి అన్యాయాలు జరుపుతున్నారని. కాని తెలంగాణాలో మాత్రం వారికి అన్యాయాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు

స్థానిక కాంగ్రెసు నాయకులు విధాన సభ సభ్యుడు తమ స్వప్రయోజనాల కోసం ఈ పాంత గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని వారి తీయని మాటలకు గిరిజనులు మోసపోవద్దని ప్రజాసమితి అధ్యక్షుడు విజ్ఞప్తి చేసారు ప్రజాసమితి అభ్యర్థి శ్రీ కె వి కృష్ణరావును గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

పారంభంలో ఉట్నూరు తాలూకా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ ఎస్ శివన్న అతిథులకు స్వాగతం చెప్పారు

అదిలాబాద్ జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గంనుండి ప్రజాసమితి అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ కె వి. కృష్ణరావు జిల్లా ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ కె అహ్మద్ అధ్యక్షుడు శ్రీ సుధాకర్‌రావు, జిల్లా విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ టి నాగయ్య తదితరులు పసంగించారు

తాలూకా ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ భక్తపోతన వందన సమర్పణ చేసారు.

13న నగరంలో రాష్ట్ర ఉపాధ్యాయ మండలి సమావేశాలు ప్రారంభం

హైదరాబాద్ ఫిబ్రవరి 10

ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మండలి సమావేశం ఈ నెల 13 14 తేదీలలో నాంపల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతుందని రాష్ట్రోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలోతెలిపారు

సమావేశానికి హాజరయ్యే ప్రతినిధుల కోసం అదే కాలేజి ఆవరణలో వసతి ఏర్పాట్లుచేసినట్లు ప్రకటనలో వివరించారు

తాటికల్లులో ఎన్నికల బహిరంగసభ

నల్లగొండ ఫిబ్రవరి 10

మిర్యాలగూడెం పార్లమెంటు నియోజకవర్గంలోని నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలోగల తాటికల్లుగ్రామంలో గత శనివారంనాటిరాత్రి కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టి ప్రధాన ఎన్నికల బహిరంగసభ జరిగింది మాజీ పంచాయతీ సర్పంచ్ శ్రీ ఎస్ పరమేశం అధ్యక్షత వహించారు

బహిరంగ సభలో పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి శ్రీ బిమిరెడ్డి నరసింహారెడ్డి శాసనసభ్యుడు శ్రీ యస్ రాఘవరెడ్డి మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎస్ శ్రీనివాసరెడ్డి నకిరేకల్ పంచాయతీ సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ కథ రామచంద్రారెడ్డి వక్తలు మాటాడుతూ కాంగ్రెసు వారుగానీ ప్రజాసమితి వారుగానీ, వారు ఏ వేషంలో వచ్చినా రూపాయల పతి నిరులేనని, అందువల్ల ఆ ఉభయపార్టీల అభ్యర్థులను ఓడించాలని అన్నారు

చిట్యాల దశరథ కుమార్ దళంవారు జ్యుందంగా చేసారు.

నకిరేకల్లు నియోజకవర్గం ఎన్నికల కమిటీ ఏర్పాటు

నల్లగొండ ఫిబ్రవరి 10

నకిరేకల్ అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం గత శుక్రవారంనాడు నకిరేకల్లులో జరిగింది

శ్రీ కల్లు రామచంద్రారెడ్డి కన్వీనర్‌గా 18మందితో ఎన్నికల కమిటీని ఎన్నుకున్నారు త్వరలో గ్రామాలలో పెద్ద బహిరంగసభలు జరపాలని గోడలమీద విరివిగా ఎన్నికల నినాదాలు వ్రాయాలని 24 వ తేదీన శ్రీ సుందరయ్య ఉపన్యసించే బహిరంగసభకు అత్యధిక సంఖ్యలో జనాన్ని సమీకరించాలని నిర్ణయం చేసారు.

పేములవాడ సమితి విద్యార్థి సంఘ సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, ఫిబ్రవరి 10

వేములవాడ సమితి ఉన్నత పాఠశాలల విద్యార్థి సంఘ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం ఇటీవల ప్రజాసమితి కార్యాలయంలో జరిగింది

సమావేశానికి విద్యార్థి నాయకుడు శ్రీ ఎస్ పద్మనాభం అధ్యక్షత వహించారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా వేములవాడ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ మధుసూదయ్య పాల్గొన్నారు.

వేములవాడ ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ప్రసాద్ కార్యదర్శి శ్రీ జె నర్సయ్య అధ్యక్షత వహించిన శ్రీ ఎస్ పద్మనాభం. ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ మధుసూదయ్య ప్రవృత్తులు ప్రసంగించారు

వేములవాడ రుద్రంగి, నర్సింగాపురం, దర్శారం గ్రామాలలోని ఉన్నత పాఠశాలల అధ్యక్ష కార్యదర్శులు మరి పెక్కుమంది విద్యార్థులు సమావేశానికి హాజరయ్యారు.

దూరప్రాంతాలకు బదిలీ పట్ల వైద్యసిబ్బంది నిరసన

హైదరాబాద్, ఫిబ్రవరి 10

తమ సిబ్బందిని అన్యాయంగా దూర ప్రాంతాలకు బదిలీ చేస్తున్న నాంపల్లి ప్రభుత్వ ఆస్పత్రి అధికారుల నిర్లక్ష్య విధానాన్ని ఖండిస్తూ ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన రాష్ట్ర వైద్యశాఖ సిబ్బంది సంఘం నాంపల్లి శాఖ కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు

సంఘ కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

దూర ప్రాంతాలకు బదిలీచేసిన సిబ్బందిని తిరిగి తమతమ స్థానాలకు పంపించి వేయాలని అపరిష్కృతంగా ఉన్న సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు

అధ్యక్షుడు శ్రీ జె వెంకట్యా తదితరులు ప్రసంగించారు.

శ్రీ షేక్ మక్బూల్ వందన సమర్పణ చేసారు.

'స్వప్రయోజన పరుల వలలో చిక్కవద్దు'

విద్యార్థులకు ఉపముఖ్యమంత్రి జె. వి నరసింగరావు హితవు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 10

స్వప్రయోజన పరుల వలలో చిక్కువడవద్దని విద్యార్థి వర్గాన్ని ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి నరసింగరావు విన్న వించారు

ఈ రకమైన దోపిడీ వదతి విద్యా సంస్థలలో కొనసాగుతున్నందుకు ఉపముఖ్యమంత్రి విచారం వెలిబుచ్చుతూ విద్యార్థి నాయకులని చెబుతునే వ్యక్తులు ఆడించినట్లు ఆడడానికి విద్యార్థులు సమ్మతించరాదని హెచ్చరించారు.

ఇక్కడ జరిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ సభలో పసంగిస్తూ ఉపముఖ్యమంత్రిఇంకా ఈవిధంగా చెప్పారు

విద్యార్థి నాయకుడంటే విద్యార్థులకు ఆదర్శ ప్రాయంగా ఉండాలి పరుగనా పరీక్షలలో తప్పిపోయిన విద్యార్థి. విద్యార్థులకు నాయకుడని చెబుకోవడంవల్ల విద్యార్థి లోకానికే కళంకం ఏర్పడుతున్నదని శ్రీ నరసింగరావు చెప్పారు

నిరుద్యోగ సమస్య గురించి మాట్లాడుతూ విద్యావంతులైన యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎగబడడం మానివేస్తే సమస్య 50 శాతం పరిష్కారం కాగలదని ఆయన అన్నారు

ఈ విద్యా సంవత్సరాన్ని ఉన్నత ప్రమాణాలకు చిరకాలంగా పేరుగాంచినదని ఉపముఖ్యమంత్రి తమ ప్రసంగంలో కొనియాడారు.

విద్యా సంవత్సరాన్ని పతకానికి ప్రభుత్వ సహాయం కోసం ప్రిన్సిపాల్ శ్రీ ఎస్ రామకృష్ణన్ ఉపముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు

వివిధపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ నరసింగరావు బహుమతులను ప్రదానం చేసారు

విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ పి ఎం. సురేష్ ప్రధాన అతిథికి స్వాగతం చెప్పారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం ఎ రహీమ్ వార్షిక నివేదికను సమర్పించారు.

మిజో కొండలకు అభిముఖంగా పాక్ దళాల కేంద్రీకరణ

షిల్లాంగ్ ఫిబ్రవరి 10 [పి టి.ఐ]

మిజో కొండల ప్రాంతం సరిహద్దులకు అభిముఖంగా తూర్పు పాకిస్తాన్‌లో చిట్టగాంగ్ జిల్లా కొండ ప్రాంతంలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలను కేంద్రీకరించి ఉన్నట్లు అభిజ్ఞవర్గాల వారు నిన్న ఇక్కడ చెప్పారు

భారత-ఇటలీదేశాల ఉమ్మడియాజమాన్యంలో వ్యవసాయ పరిశోధనలు

వాణిజ్య ప్రతినిధివర్గానికి సహాయానికి జి. ఎల్. మెహతా హామీ

లోనావాలా, ఫిబ్రవరి 10 (పి టి ఐ)

భారతదేశంలోను ఆసియాలోను ఉపయోగించడానికి వీలుగా ఉండే వ్యవసాయం తవరికరాలు స్ప్రేపంపులు కోశ పరిశ్రమ పరికరాలు మోటార్ వాహనాలు బూట్లు మొదలైన వస్తువులు ఉత్పత్తి చేయడానికి మనదేశంలో ఉమ్మడి యాజమాన్యంలో పరిశ్రమలు నెలకొల్పే విషయంలో ఇటలీవాణిజ్య ప్రతినిధివర్గం వారు ఆసక్తి చూపుతున్నారు

ఇటలీ ప్రతినిధివర్గంవారు భారతీయ పారిశ్రామిక పరపతి సంస్థ అధ్యక్షుడు శ్రీ జి ఎల్ మెహతాతో చర్చలు జరిపిన తర్వాత పైవిధాన్ని వెలిబుచ్చారు.

పారిశ్రామిక పెట్టుబడుల సంస్థ భారత ఇటలీదేశాల ఉమ్మడి యాజమాన్యంలో పరిశ్రమల స్థాపనకు పూర్తిగా తోడ్పడగలదని ఆయన తెలియ జేసారు

శ్రీ మెహతా అధ్యక్షుడుగా గలఉభయ సంస్థల కార్యకలాపాలను వివరిస్తూ ఈ రెండు దేశాల ఉమ్మడి యాజమాన్యంలో ఇప్పటికి 10కోట్ల 48లక్షల పెట్టుబడితో 16 పరిశ్రమలను నెలకొల్పడం జరిగిందని ఆయన తెలిపారు

గత ఏడేళ్లలో 200కు పైగా పరిశ్రమల స్థాపనకు సహాయం చేసినట్లు ఆయన తెలిపారు

961సంవత్సరం నుండి మనదేశంలో ఇటలీదేశం పెట్టుబడులు ఏడు రెట్లు పెరిగినదని 61లో 4కోట్ల 10లక్షలుంటే 67అక్టోబరునాటికి 27కోటు అయినదని మనదేశంలో విదేశ పెట్టుబడులలో ఇది 2.3 శాతమని ఆయన తెలిపారు

కర్నూలుపట్టణకాంగ్రెసు సంఘసమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు ఫిబ్రవరి 10

కర్నూలు పట్టణ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం సంఘాధ్యక్షుడు శ్రీ పోలాది రామయ్య అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గత ఆదివారంనాడు జరిగింది

కర్నూలు లోకసభ సభ్యత్వానికైన అధికారపక్షకాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. కోదండ రామిరెడ్డికి తగువిధంగా సహాయ సంపత్తులు అందచేసి మధ్యంతర ఎన్నికలలో గెలిపించుటకు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు

స్థానికమండీవర్తకుల సంఘం, నూనె మిల్లుల వర్తకుల సంఘం, రైసుమిల్లర్ల అసోసియేషన్, ఇంకా తదితర సంఘాలు గత ఆదివారంనాటి ఉదయం ఇల్లూరు మహాలులో. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె, నాగిరెడ్డి అధ్యక్షతన సమావేశమై కర్నూలు లోకసభ సభ్యత్వానికైన అధికారకాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. కోదండ రామిరెడ్డి విజయానికి తమ పూర్ణ మద్దతును ప్రకటించారు. కర్నూలు పీనుగూడ్సు మర్చంట్సు అసోసియేషనువారు అదేరోజు సాయంకాలం తమ మద్దతు కూడా ప్రకటించారు.

పీనుగూడ్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్ రామలింగయ్య, మండి మర్చంట్సు అసోసియేషన్ సంఘాధ్యక్షుడు శ్రీ ఇల్లూరు యల్లయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

ఇల్లూరు కృష్ణమూర్తి వందనం చేసారు.

స్థానిక కిరాణా మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె టి శివయ్య పంచాయితి సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రామురామిరెడ్డి, ఇంకా తదితర సంఘాధ్యక్షులు శ్రీ కోదండ రామిరెడ్డికి మద్దతు ప్రకటించారు

మావో పూర్ణారోగ్యంతో ఉన్నట్టుఎడ్గార్ స్నో ప్రకటన

హాంకాంగ్ ఫిబ్రవరి 10 (ఎ ఎఫ్ పి)

చైనీస్ నాయకుడు మావో పూర్తి ఆరోగ్యంతోను, మానసికంగా చక్కని స్ఫూర్తితోను ఉన్నారని అమెరికన్ రచయిత ఎడార్స్నో నిన్న ఇక్కడ అన్నారు

మావో వయసు 77 సంవత్సరాలు

ఎడార్స్నో చైనాలో ఆరు నెలలపాటు ఉన్నారు ఈ కాలంలో ఆయన మావోను అనేకసార్లు కలుసుకున్నారు

గతరాత్రి ఆయన ఇక్కడినుంచి బారిగోకు బయలుదేరివెళ్లారు.

వేములవాడ సమితిలో భూసార పరీక్షకై ఏర్పాట్లు

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ ఫిబ్రవరి 10

వేములవాడ పంచాయతీ సమితి వ్యవసాయ స్థాయీసంఘ సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ దేవ్నాడి భగవంతరావు అధ్యక్షతన జరిగింది

సమితిలో భూసార పరీక్ష నిమిత్తమై మట్టి నమూనాలు తీసి పంపించుటకై 100 గుర్తనంచులను తయారు చేయడానికి గాను 150 రూపాయలు మంజూరుచేశారు.

ఈమని పంచాయతీ సమితి ఎన్నికలను రద్దుచేస్తూ 'స్టే'

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (యు ఎన్ ఐ)

నేడు జరగవలసిన తనాలి తాలూకాలోని ఈమని పంచాయితీ సమితి ఎన్నికను నిలుపుదలేస్తూ రాష్ట్ర హైకోర్టు 'స్టే' ఉత్తర్వులు నిన్న జారీచేసింది

1970 జూలై 18న జరిగిన ఒక సమావేశంలో పంచాయితీ సమితికి ఉపసంఘాలు ఏర్పడేస్తు గైకొన్న నిర్ణయాన్ని తమిళనాడులోని ఎన్నికల కమిషనర్ రద్దుచేస్తు ఇచ్చిన ఉత్తర్వును సవాలుచేస్తూ శ్రీ ఈమని సుబ్బారెడ్డి మరి ఇరవై మంది దాఖలుచేసుకున్న రిట్ పిటిషన్‌పై న్యాయమూర్తి శ్రీ ఎ. వి. సత్య పై తీర్పునిచ్చారు జారీ చేసారు.

ఆకాశవాణి

శుక్రవారం 12-2-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)
62.50 మీ (4800 కిలో సై)
ఉ॥ 6.25 నుండి 7.45 వరకు
42.02 మీ (7140 కిలోసై)
ఉ॥ 8.00 నుండి 9.30 వరకు
42.02 మీ (7140కిలో సై)
ఉ॥ 9.45 నుండి సా॥ 6.15 వరకు
62.50 మీ (4800 కిలో సై)
సా॥ 6.55 నుండి రా॥ 10.35 వరకు

ఉ॥ 6.00వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.50 స్తుతిమాల 7.00 తెలుగులో వార్తలు 7.15 గాంధీ మార్గము 7.40 టి. ఎస్ రాజరత్నం విశ్లే: వాద్యసంగీతం 8.00 హిందీలో వార్తలు 8.15 ఆంగ్లములో వార్తలు 8.30 కె. ఆర్. సుబ్రహ్మణ్యం 9.00 వాతావరణ సూచన ,వసార సమాప్తి

మ॥11.45 ప్రాథమిక పాఠశాలలకు 12.05 చిత్రసీమ 12.20 హిందీ పాఠం 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 తరుణీమండలి స్త్రీల కార్యక్రమము 1.30 ఆంగ్లంలో వార్తలు 1.40 చిత్రసీమ1.50 తెలుగులో వార్తలు 2.00 వాతావరణ సూచన లలిత సంగీతంఘంటసాల2.30 ,వసార సమాప్తి

సా॥ 5.30 లలిత సంగీతం 6.55 ,వసార విశేషాలు 6.00 ఆంగ్లములో వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడపటి మాత్రమే) 6.25 వ్యవసాయ దారులకు వార్తాప్రసారం 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.00 తెలుగులో వార్తలు 7.15 వ్యవసాయం, గృహ నిర్వహణ 7.30 చిత్రసీమ 7.45 సమైక్య భారతి 8.00 చిత్రసీమ 8.30 శంకరరావు: సితార్ 8.45 హిందీలో వార్తలు (కడప, విశాఖ పట్టణాలు మాత్రమే) 9.00 ఆంగ్లములో వార్తలు 9.15భారత్ భారతి 10.00 డి సీతాలక్ష్మి 10.30 ఆంగ్లములో వార్తలు 10.35 వాతావరణ సూచన ,వసార సమాప్తి

కడప

388.8 మీ (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రా॥ 11.05 వరకు

విశాఖపట్నం

[illegible] (930 కిలోసై.)

సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత 6.25 హిందీలో వార్తలు 6.40 ఆంగ్లములో వార్తలు 6.45 శంకరరావు సితార్ 7.15 విద్యార్థులకు (ఉర్దూ)7.45 చిత్రసీమ 8.45చి తపటి సే 9.00 ,వసార సమాప్తి

మ॥ 2.00శంకరరావు: సితార్ 2.10 ఉర్దూలో వార్తలు 2.20 శంకర్ రావు సితార్ 2.30 కె ఆర్ బాలసుబ్రహ్మణ్యం 3.00 ,వసార సమాప్తి

సా॥ 5.30 చిత్రసీమ 6.00 తదంతర కార్యక్రమము 6.30 హిందూస్థానీ సంగీతం 7.00 చిత్రవథ్ సే 7.45 నాటిక 8.00 లలితసంగీతం 8.15 వివాదికార్యక్రమము 8.45 హిందీలో వార్తలు 9.00 చిత్రవథ్ సే 9.15 ఉర్దూలో వార్తలు 9.30 ఉర్దూలో కార్యక్రమము 10.30 ఆవగణమన ,వసార సమాప్తి.

విజయవాడ

(857 మీ 840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం సుప్రభాతం ,వసార విశేషాలు 6.10 భక్తిరంజని 6.40 ఆంగ్లములో వార్తలు 6.45 సూక్తిముక్తావళి 6.50 పాటలు 7.00 తెలుగులో వార్తలు 7.15 గాంధీమార్గము 7.40 సరస వినోదిని - సమస్యాపూరణం 8.00 హిందీలో వార్తలు 8.15 ఆంగ్లములో వార్తలు 8.30 హైదరాబాద్ వలె 9.00 ,వసారసమాప్తి

మ॥ 11.45 ఉచ్చతర ప్రాథమికపాఠశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణీ మండలి స్త్రీల కార్యక్రమము 1.30ఆంగ్లములో వార్తలు 1.40 వనితా పంటలు 1.50 తెలుగులో వార్తలు 2.00 వాతావరణ సూచన 2.01 విశాఖ సంగీతం 2.30 ,వసార సమాప్తి

సా॥ 5.30 హైదరాబాద్‌వలె 5.55 ప్రాథమిక ,వసారసమాప్తి 6.00 ఆంగ్లములో వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వ్యవసాయదారులకు 6.25 వ్యవసాయదారులకు 6.30 చిత్రతరంగిణి 7.00 తెలుగులో వార్తలు 7.15 పంటసీమలు 7.45 యువ భారతి 8.45 హిందీలో వార్తలు 9.00 ఆంగ్లములో వార్తలు 9.15 భారత భారతి 9.30 పార్వతీ పరిణయము వాలిక్షేపం 10.30 ఆంగ్లములో వార్తలు 11.05 ఆవగణమన ,వసార సమాప్తి

Printed by G. V. Ramabhadrayya, B.A. for the Proprietors of the Andhra Chronicle Press, 88 Canning Road, Secunderabad, Telangana, Edited & Published by G. V. Subba Rao, Hyderabad, Telangana State, India.